నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 19 అక్టోబర్ 2023 : పేజీలు 12

## రక్తహీనత నివారణకు కృషి చేయాలి : కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో అధికారులకు కేటాయించిన లక్ష్యాలు 100% సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ గిరీష పిఎస్ హెచ్ ఓడిలకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ గిరీష పిఎస్ మిగతా 2లో

## మాపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

### -ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని, ఇకనైనా అభివృద్ధి, సంక్షేమం విషయంలో టిడిపి నాయకులు మాట్లాడాలని అన్నారు. గత రెండున్నర సంవత్సరములుగా ప్రవీణ్ టిడిపి ఇంచార్జ్ అయిన నాటి నుండి తాను చేయని అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని, వాటిద్వారా వచ్చేసొమ్ముతోనే దానధర్మాలు చేస్తున్నానని పలు మార్లు వ్యాఖ్యానించడం అవివేకమన్నారు. తాను స్వయంగా విశాఖపట్నం సిబిఐ కార్యాలయంలో తనపైనే ఎంక్వైరీకోరానని, ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యక్రమాలను నిర్మూలించాలని ప్రజాప్రతినిధులతో కలిసి ఎస్పీకి వినతిపత్రం అందించానని, అసాంఘిక కార్యక్రమాలకు తనకు సంబంధం లేదని తన తల్లిదండ్రుల, శివపార్వతుల సాక్షిగా చెప్పిన నమ్మకుండా పదే పదే ఆ వ్యాఖ్యలు చేసి తనను దోషిగా చిత్రీకరించి ఓట్ల కోసం గారడీలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రొద్దుటూరు లో తాను చేయని అభివృద్ధి గురించి కాని, తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడంలో పక్షపాతం చూపిందని కానీ విమర్శించడం కానీ, గతంలో టిడిపి హయాంలో చేసిన సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తులో వారి పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు చేయబోవు మంచి గురించి కానీ, ప్రొద్దుటూరులో ప్రజాసమస్యలపై వారుచేసిన పోరాటాల గురించి కానీ చెప్పి ఓట్లు సంపాదించాలని వివరించారు. రామాయణంలో స్వయంగా శ్రీరామచంద్రుడు ప్రస్తావించిన ప్రొద్దుటూరును, శ్రీరామచంద్రునికి ముక్తిని ప్రసాదించిన ప్రొద్దుటూరును, కవులు, సరస్వతీ పుత్రులు, సాహితీవేత్తలు, హస్తకళలకు, వాణిజ్యానికి ప్రతీకైన ప్రొద్దుటూరు ను, దేశవ్యాప్తంగా డైమండ్ సిటీగా పేర్కొనే ప్రొద్దుటూరు ను ప్రవీణ్ అవివేకంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా పేర్కొనడం బాధాకరమన్నారు. తాను సంపాదించిన ప్రతి రూపాయి లో 70 శాతం ప్రజలకే వినియోగిస్తానని వివరించారు. తాను వున్నంత వరకు ప్రొద్దుటూరు లో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరనివ్వకుండా వుండటమే తన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వరి కోటి ఓబుల్ రెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి రెడ్డి, మల్లెల ఝాన్సీ, కోనేటి సునంద, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, మహిళలు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.




### తరుగు లేకుండా రైతుల దగ్గర కొనుగోలు చేస్తేనే

## రైతులకు న్యాయం

### -పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ టిడిపి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

**పులివెందుల మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్సీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం లోని పులివెందుల మార్కెట్ యార్డు లో బత్తాయి పంటను ఏవిదంగా రైతుల నుండి అధికారులు కొనుగోలు చేస్తున్నారు అని పరిశీలన జరిపారు. రైతుల నుండి అధికారులు 8% కమీషన్ తీసుకొని చీని పంటను కొనుగోలు చేసుతున్నారని అలాగే,అధికారులు 20 కేజిలు తరుగు తీసుకుంటున్న విషయం కూడా తెలిసుకున్న ఆయన స్పందించిన ఆ తరుగు కూడా లేకుండా రైతుల దగ్గర కొనుగోలు చేస్తే రైతులకు మరింత న్యాయం చేసినట్టు అవుతుందని అధికారులకు తెలిపారు.ఏదేమైనప్పటికి ఈవిధానాన్ని స్వాగతిస్తున్నామని అధికారులకు తెలుపగా, 7 మండలాలల్లో బత్తాయి పంట 40 వేళ ఎకరాలాల్లో రైతులు పండి స్తున్నారని వారికి సరైనటు గిట్టుబాటు ధర రావాలంటే ఇక్కడ కొందరు మాత్రమే వ్యాపారస్తులు ఉన్నారని, బయట నుండి కూడా వీడియో కాల్ లో చూసి ఆన్లైన్ లో ఫంక్షనింగ్ జరిగితే రైతులకు మరింత మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. మార్కెట్ యార్డు లో రోజూ కు 100 టన్నులు రావడం జరుగుతున్నదని, మిగతా 2లో

## కృష్ణా జలాలపై అఖిలపక్ష కమిటీ వేయాలి

### -రాష్ట్ర సదస్సులో అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్



**కడప సిటీ మేజర్ న్యూస్:** కృష్ణా జలాల పునః పంపిణీ గెజిట్ నోటిఫికేషన్ వ్యతిరేకిస్తూ ఈరోజు బుధవారం కడప వైఎస్ఆర్ ఆడిటోరియం నందు రాష్ట్ర స్థాయి సమావేశం సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు ఎస్ చంద్రమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు ఎన్ తులసి రెడ్డి తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ ఎన్నికల లబ్ధి కోసం కృష్ణాజలాల పునః పంపిణీ గెజిట్ నోటిఫికేషన్ ఒక పక్క ఇస్తా ఉంటే ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం నోరు మెదపడం లేదని వారు ధ్వజమెత్తారు. ఇప్పటికే రాయలసీమలో ఎడారి ప్రాంతం అవుతున్నదని పకృతి ఒకపక్క పాలకులు మరోపక్క రాయలసీమపై పగబట్టారని వారు తెలిపారు. కృష్ణా జలాల పునః పంపిణీ జరుగుతే రాయలసీమ లో ఉన్న గాలేరు నగరి హంద్రీనీవా తెలుగు గంగా వెలుగోండ ప్రాజెక్టులు మూలన పడతాయని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణలో మిగతా 2లో

## సమస్యలు పరిష్కరించేందుకే జగనన్నకు చెబుదాం

### -జె.సి.ఫర్హాన్ మహమ్మద్

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కార్యాలయ ఆవరణములోని సి.ఎల్.ఆర్.సి. భవనములో బుధవారం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ మహమ్మద్, ఎస్ డి సి సందీప్ కుమార్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు చొరవ తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ మహ్మద్ ఖాన్ తెలిపారు.ఈ సందర్భంగా ములకలచెరువు తహసిల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రజల వద్ద అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ సమస్యలపై 68 అర్జీలు, హౌసింగ్ పై 10 అర్జీలు, పంచాయతీరాజ్ సమస్యలపై 12, డ్రింకింగ్ వాటర్ 2, సివిల్ సప్లై1 అర్జీలు ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలపై విరివిగా జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే మిగతా 2లో




అంత్యక్రియలు

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో
అందరి హృదయాలలో చెరగని
ముద్ర వేసిన మా ఇంటి దైవం
కీ॥శే॥ రెబ్బా రాజగోపాల్ గారి
మరణం మాకు తీరని లోటు.
వారి పవిత్రాత్మకు దైవ సన్నిధిలో
శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ..
బాధాతప్త హృదయాలతో
కుటుంబ సభ్యులు

కీ॥శే॥ రెబ్బా రాజగోపాల్ (ఇటుకల రాజా).
పాదలపల్లె గ్రామం, రాయచోటి, అన్నమయ్య జిల్లా.
జననం : 15.04.1950 మరణం : 18.10.2023

గమనిక : వీరి దహనక్రియలు 19.10.2023 గురువారం ఉ॥ 10 గం॥లపైన వీరి స్వగ్రామమైన పాదలపల్లె గ్రామం, రాయచోటి, అన్నమయ్య జిల్లాలో జరుగును.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు శ్రీరామరక్ష



**పులివెందుల మేజర్ న్యూస్:**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఉచిత వైద్య పరీక్షలు, సీనియర్ వైద్యుల నుండి ఉచిత సంప్రదింపులు, ఉచిత మందులు పంపిణీ చేపట్టి 100% నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి సంబంధించి బుధవారం పులివెందుల పట్టణం లో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం నగరిగుట్ట,బాకరపురం అర్బన్ హెల్త్ సెంటర్స్ నందు జరిగిన వాటిలో బాకరపురం-253 నగరిగుట్ట -347మందికి పరీక్షలుచేసి వారికి మందులు ఇవ్వటం జరిగినది ఇందులో వివిధ రకాల జబ్బులకు సంబంధించిన పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ కో ఆప్షన్ చంద్రమౌళి మరియు డాక్టర్‌లు, ఏఎన్ఎమ్‌లు ,ఆశ వర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు ,సానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్, వైకాపా నాయకులు సిద్దయ్య, జెసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి ఈ ప్రోగ్రాం నందు పాల్గొనడం జరిగింది.

## మినుము పంట పరిశీలన



**కమలాపురం మేజర్ న్యూస్:** కమలాపురం మండలం లోని చదిపిరాళ్ళ గ్రామంలో మినుము పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహా రెడ్డి పరిశీలించారు. మినుము విత్తిన రెండు వారాలు పైరలో చిత్త పురుగులును గమనించడం జరిగింది అన్నారు, ఇవి ఆకులను తింటూ రంధ్రాలు చేయటం జరుగుతుంది. కావున వీటి నివారణకు గాను ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి లేదా క్లోరోపైరిఫాస్ 2.5 లీటరు నీటితో పాటు వేపనూనె 1 లీటరు ఎకరాకు పిచికారి చేయాలి అని తెలిపారు. మినుము పంట పూత మరియు పింద దశలలో ఉన్న పంటలను కూడా పరిశీలించిన అనంతరం మారుకా మచ్చల పురుగు మరియు పొగాకు లద్దె పురుగు , శనగ పచ్చ పురుగు లార్వాలను గమనించడం జరిగినది. మారుక మచ్చల పురుగు పూతను గూడుగ చేసుకొని పూత మొత్తం ను నాశనం చేయడం జరుగుతుంది. శనగ పచ్చ పురుగు పూత మరియు పిందెలను ఆశించి రంధ్రాలు చేసి తినడం ద్వారా నష్టం జరుగుతుంది అని తెలిపారు. వీటి నివారణకు గాను క్లోరంట్ర నిలిప్రోల్ 60 ఎకరాకు లేదా నోవల్యూరాన్ మరియు ఏమమెక్టిన్ బెంజోట్ కలిసి ఉన్న మందు 300 ఎకరాకు పిచికారి చేయాలి అని తెలిపారు. మినుము పంట పూత వచ్చిన పైరుకు 13-0-45 ను 5 నుంచి10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. నెల లోపు పైరుకు 19.19.19ను 5గ్రామ్స్ లిటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు. అలాగే మినుము పైరుకు అక్కడక్కడా వేరుపురుగు ఆశించడం గమనించడమైనది దీని నివారణకు కార్బొ ఫ్యూరాన్ గుళికలు ఎకరానికి 10 కేజీ ల చొప్పున వాడుకోవాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి దస్తగిరి, గ్రామ వ్యవసాయ సహాయకుడు మహేశ్వరరెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం లాంటిది

**- పిఆర్ అండ్ ఆర్‌డి సలహాదారులు నాగార్జున్ రెడ్డి**

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ సచివాలయం 1 లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సలహాదారులు నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం లాంటిది అన్నారు వాలంటీర్లు వైద్య సిబ్బంది సచివాలయ పరిధిలోని ప్రతి ఇళ్లకు తిరిగి వారికి ఏ ఏ జబ్బులు ఉన్నాయని నమోదు చేసుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు ప్రజలు వచ్చి వైద్యపరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకోవడం జరుగుతుం దన్నారు. దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించే సౌకర్యం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అలాగే ఆంధ్రప్రదేశ్ ను సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా చూడాలన్నదే జగన్మోహన్ రెడ్డి ఆశయం అని అన్నారు మండల ఉపాధ్యక్షులు సీఎం భాష మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చూస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని ఆయన అన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా ఎంపీటీసీలు వార్డు మెంబర్లు నరసింహులు హబీబ్ భాష మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఎంపీడీవో పద్మనాభరావు వైద్యులు మరియు వైద్య సిబ్బంది పంచాయతీ సెక్రటరీ వెంకటసుబ్బయ్య జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ సచివాలయ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు




## రక్తహీనత నివారణకు కృషి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**వివిధ శాఖల హెచ్వోడీలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ జరిగే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌కు అన్నిశాఖల అధికారులు పూర్తి సమాచారంతో నోట్స్ తయారుచేసి విసికి హాజరు కావాలన్నారు. జిల్లాలోని హెచ్వోడీలు తమకు కేటాయించిన లక్ష్యాలు సాధించడంలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. రక్తహీనత లోపం ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి సరైన పోషకాహారం అందించి రక్తహీనత నివారణకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అనీమియా బారిన పడకుండా ఉండేందుకు, క్రమం తప్పకుండా వారికి పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. చిన్నపిల్లలలో బరువు తక్కువ ఉండడం, ఎదుగుదల లోపం వంటి సమస్యలకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యాశాఖ పరిధిలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం పూర్తి చేయాలన్నారు. 5 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు ఉన్న చిన్నారులను ఖచ్చితంగా బడిలో చేరేలా చూడాలని, ఇందుకోసం మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బడి బయట ఎవరు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్ లేకుండా పక్కాగా పరిశీలన చేసి తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. పెండింగ్ అప్లికేషన్లు ఒక్కటి కూడా ఉండడానికి వీలులేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఆరోగ్య వివరాలను సేకరించడం జరిగిందని జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శిబిరంలో వారికి అవసరమైన పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు, ఇచ్చే బృహత్తర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలందరు ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకునేటట్లు చూడాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఇచ్చిన లక్ష్యాలు 100% పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష కమిటీ వేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఒకపక్క అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించి కృష్ణా జలాలను తరలించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కుట్రలో కుతంత్రాలు పన్నుతుంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమాత్రం నోరు మెదపడం లేదని వారు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ మోసకారితనం రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి చేతగానితనం వల్లనే ఇవాళ ఆంధ్రకు అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ విభజన హామీలు కడప ఉక్కు విశాఖ రైల్వేజోన్ సెంట్రల్ యూనివర్సిటీలో బుందేలండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ వీటిపై పార్లమెంటులో ప్రశ్నించలేని చేతగాని దద్దమ్మ ఎంపీలు ఉన్నారని వారు తెలిపారు. కృష్ణా జలాల పున పంపిణీ పై కేంద్రానికి లేఖ రాస్తామని చెప్పడం సరైనది కాదని తక్షణమే రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని అఖిలపక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమను ఎడారిగా మార్చేందుకు కంకణం కట్టుకున్నాడని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఒక వేదిక పైకి వచ్చి ప్రజాసంఘాలను కలుపుకొని ఒక వేదిక పైకి వచ్చి కృష్ణా జలాల పునః పంపిణీ గెజిట్ నోటిఫికేషన్ వ్యతిరేకిస్తూ ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుట్టాలని వారు తెలిపారు. ఈ రాష్ట్ర సదస్సులో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఈశ్వరయ్య అక్కినేని వనజ తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి తోపాటు సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శులు గాలి చంద్ర జి చంద్రశేఖర్ తో పాటు రాయలసీమ జిల్లాల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించేందుకే జగనన్నకు చెబుదాం

**(మొదటి పేజీ తరువాయి)**పరిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చే అర్జీలపై ఎప్పటికప్పుడు విచారించి, అర్జీదారులకు న్యాయం జరిగేలా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి మోహన్ రెడ్డి, ఎంపీపీ సాయి లీల ఉమా మహేష్, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## లంకమల అభయారణ్యంలో అటవీశాఖ అధికారుల కూంబింగ్

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం రేంజ్ పరిధిలోని లంకమల అభయారణ్యంలో స్క్వాడ్ రేంజర్ నయీం అలీతో కలిసి బుధవారం కూంబింగ్ నిర్వహించినట్లు సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో సిద్దవటం, మద్దూరు, గొల్లపల్లి, కొండూరు, రోళ్ళబోడు ప్రదేశాల్లో కూంబింగ్ చేశామన్నారు. అటవీ ప్రాంతంలో ఎలాంటి కదలికలు లేవని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, కడప స్క్వాడ్ సెక్షన్ అధికారి నాగరాజు, బీట్ అధికారి, రాజశేఖర్ రెడ్డి, సహాయ బీట్ అధికారిణి హైమవతి పాల్గొన్నారు.



## తరుగు లేకుండా రైతుల దగ్గర కొనుగోలు చేస్తే రైతులకు న్యాయం

**(మొదటి పేజీ తరువాయి)** ఇంకా ఎక్కువ టన్నులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిజేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇంకా మరింత ఈ విధానాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుడుతామని రైతులకు తెలియజశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకున్న బలిజ సంఘం అధ్యక్షులు

**వేంపల్లె మేజర్ న్యూస్:** దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా వేంపల్లె బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ లు అమ్మవారిని దర్శించుకున్నారు. బుధవారం దసరా ఉత్సవాల్లో భాగంగా వాసవి మాతా జయలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ దుశ్శాలువతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎడాల రామ, ఎద్దుల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## లారీ ఢీకొని బాలుడు మృతి



**కమలాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామం వద్ద లారీ ఢీకొని గుంజ సంజీవ్( 9) అనే బాలుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది వివరాలకు వెళితే కడప తాడిపత్రి ప్రధాన రహదారి రామచంద్రాపురం గ్రామానికి చెందిన సంజీవ్ తన తమ్ముడు దేవాతో కలిసి బుధవారం ఉదయం టీ తెచ్చుకునేందుకు రోడ్డు అవతల ఉన్న దుకాణానికి వెళ్లారు టీ తీసుకొని ఇంటికి బయలుదేరుతున్నగా ఎర్రగుంట నుంచి కడపకు వెళుతున్న లారీ సంజీవ్ ను బలంగా ఢీకొట్టింది దీంతో ఆ బాలుడు లారీ చక్రాల కింద పడి గుర్తుపట్టని విధంగా నుజ్జు నుజ్జు అయ్యాడు అతని వెంట వచ్చిన తమ్ముడు తృటిలో ప్రమాదం తప్పించుకొని బయటపడ్డాడు విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం చూసి కన్నీరు మున్నీరుగా రోదించారు సమాచారం తెలుసుకున్న పోలీసులు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దేహాన్ని పరిశీలించి మృతి గల కారణాలను ఆరాదీశారు మృతుడి తండ్రి మారయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు బాలుడు మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి మృతునికి తల్లిదండ్రితో పాటు ముగ్గురు తమ్ముళ్లు చెల్లెలు ఉన్నారు..

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ దుర్మరణం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలో అశోకా గార్డెన్ వద్ద ఆటో ప్రమాదానికి గురైె డ్రైవర్ దుర్మరణం పాలయ్యాడు. ఆటో నడుపుతున్న డ్రైవర్ స్పృహతప్పి కింద పడగా, అతనిపై ఆటో పడి మృతి చెందాడు...రైల్వే కోడూరు నుంచి రాజంపేట వద్ద రాగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది...మృతుడు బద్వేలు కు చెందిన ఎర్రి బోయిన శ్రీనివాసులు (30)గా గుర్తించారు.కేసు నమోదు చేసుకొని రాజంపేట రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అంకాలమ్మ ఆలయంలో కృష్ణమాచార్య ప్రవచనాలు



**పులివెందుల, మేజర్ న్యూస్:** పట్టణంలో వెలిసినటువంటి శ్రీ అంకాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంకాలం 6 గంటలకు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఉపాసకులు శ్రీ రాష్ట్రీయ బ్రహ్మ సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కృష్ణమాచార్య గురుజీ ప్రవచనములు ఏర్పాటు చేయడమైనదని అంకాలమ్మ ఆలయం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తున్నటువంటి దేవి నవరాత్రుల వేడుకల లో భాగంగా ప్రతిరోజు అమ్మవారి విశేష పూజలు ప్రత్యేక అలంకారాలు తోపాటు వివిధ కార్యక్రమాల్లో భాగంగా గురువారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఉపాసకులు కృష్ణమాచార్య గురుజీచే ప్రవచనాల కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది కావున భక్తులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై భగవంతుని ప్రాముఖ్యతపై అందించే ప్రవచనాలను ఆలకించవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది

## అభివృద్ధికి అవినీతికి యుద్ధం!

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ఆంధ్రరాష్ట్రాన్ని జైళ్ళతో సహా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన సాధకుడు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని, మీ అవినీతిని అంతం చేసి తిరిగి ముఖ్యమంత్రి అవుతాడనే విషయాన్ని వైఎస్.జగన్మోహన్ రెడ్డి గుర్తించాలని, వైసిపి ప్రభుత్వ దురాగతానికి గురై అక్రమంగా పెట్టిన కేసులో అరెస్టయిన చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో విడుదల కావాలని పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో 39 వ రోజు, రాష్ట్రప్రజలందరికీ అందుబాటులో రాజధాని వుండాలని వారందరూ సకాలంలో రాజధానికి చేరాలంటే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుండి మెరుగైన రహదారులను కేంద్రప్రభుత్వ సహకారంతో అనుసంధానం చేసిన బాబు తోనే మేము అంటూ స్థానిక మదూరు బైపాస్ రోడ్ నందు ఫ్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో నిరసన తెలియజేసిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్దయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శి తాటి సుధాకరయాదవ్, కార్యవర్గసభ్యులు కృష్ణారెడ్డి, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు సంపూర్ణ వైద్యం

### - ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి, తహసిల్దార్ రమాకుమారి



దువ్వూరు, మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు సంపూర్ణ వైద్యం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ రమా కుమారి లు పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని ఎం ఎర్రబల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ చౌదూరు మదర్ బి, మాచనపల్లె సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ల అధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక వైద్య అధికారుల బృందంతో గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించారు. అలాగే దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడే రోగులకు వైద్యాధికారులు దగ్గరలోని ప్రధాన ఆస్పత్రులకు సిఫారసు చేశారు. ఎం ఎర్రబల్లె గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు బీపి, సుగర్, హిమోగ్లోబిన్, హెచ్ వి. డెంగ్యూ, మలేరియా తో పాటు పలురకాల పరీక్షలను జరిపి, గ్రామం నుండి బయటకు వెళ్ళకుండా తగిన మందులను అందించడంతో గ్రామ ప్రజలు ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ పైసా ఖర్చు లేకుండా సంపూర్ణ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సచివాలయం పరిధిలోని గ్రామాల ప్రజలు పాల్గొని వైద్య సేవ లను పొందారు. గత కొన్ని రోజుల క్రితం సచివాలయ పరిధి లోని అన్ని గ్రామాలలో సచివాలయం ఏ ఎన్ ఎం జక్లీన్, సీ హెచ్ ఓ ఎం. పవిత్ర లు ఇంటింటికి వెళ్ళి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించి,బిపి. సుగర్ తదితర పరీక్షల సర్వే నిర్వహించి, అవసరమైన వారిని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న ప్రత్యేక డాక్టర్ల బృందంతో పరీక్షలు జరిపించి నాణ్యమైన మందులను, ఔషధాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు ప్రాథమిక వైద్య అధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి లతో పాటు స్పెషలిస్ట్ డాక్టర్ మమతప్రియా, డాక్టర్ చిరంజీవి రెడ్డి పాల్గొని రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించారు. అలాగే ఐసిడిఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారం స్టాలును ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అవ గాహన కల్పించారు. అలాగే అధికారులు పౌష్టిక ఆహార స్టాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ,సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, సిబ్బంది, వి ఆర్ ఏ లు ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది, అన్ని సచివాలయాల ఏ ఎన్ ఎం లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

**నేడు ఉపాధి పనులపై సమావేశం**

మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము పనులపై 2024 25 ఆర్థిక సంవత్సరమునకు ఉపాధి హామీ పనులు గుర్తింపు భాగంగా నేడు అనగా గురువారము ఉదయం 10:30 గంటలకు ఎంపీడీవో సభా భవనం నందు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి మండల ఏపీఓ డాక్టర్ వసంత కుమార్ లు తెలిపారు కావున మండలంలోని సర్పంచులు, ఎంపిటీసీలు కో ఆప్షన్ నెంబర్ మరియు జెడ్పీటీసీ సమావేశంలో పాల్గొని వారి గ్రామాలకు సంబంధించిన పనులను సలహాలు సూచనలు తెలపాలని వారు తెలిపారు. ఈ సమావేశము మండల పరిషత్ అధ్యక్షులు కానాల జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడును అని వారు తెలిపారు.

# సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేస్తాం

### -బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలో మార్గానికి సంబంధించి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేస్తామని దేవర సిరి బండి వెళ్లే మార్గంపై ఎటువంటి అపోహలకు తావు లేకుండా సమస్యను పరిష్కరించేందుకు పెద్దలు ఎంపీ అవినాష్ రెడ్డి కృషి చేస్తున్నారని వాటిపై టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి విషయాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్ పేర్కొన్నారు బుధవారం స్థానిక బలిజ సంఘం కార్యాలయం నందు మాజీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ యార్వ వెంకటసుబ్బయ్య, అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాదులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బీటెక్ రవి వ్యాఖ్యలపై మండిపడ్డారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన అక్కడ మాట్లాడుతూ పులివెందులలో దేవర సిరివండి వెళ్లే మార్గం సంబంధించి మాట్లాడడం జరిగిందని, పూర్తి విషయాలు తెలుసుకుని దానిపై మాట్లాడి ఉంటే బాగుంటుందని వార న్నారు. పులివెందుల అభి వృద్ధిలో భాగంగా ఆంజనేయస్వామి గుడి వద్ద ఉన్న మార్గాన్ని అక్కడ కాంప్లెక్స్ కడుతున్నడంతో రోడ్డు క్లోజ్ చేశారని అపోహలు అవసరం లేదని ఈ విషయంపై ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి దృష్టికి బలిజ సంఘం పెద్దలు తీసుకువెళ్లామని ఆయన వెంటనే కలెక్టర్ తో మాట్లాడి వెంటనే వాటిని పరిష్కరించాలని కూడా చెప్పడం జరిగిందని. అంతేకాకుండా ఎలా సిరిబండి వెళ్ళాలో అదేవిధంగా వెళ్తుందని దీనిపై రాజకీయం చేయవద్దని వారన్నారు. కాంప్లెక్స్ పూర్తయిన వెంటనే సిరి బండి వెళ్లేందుకు కూడా దారి ఉంటుందని వారు పేర్కొన్నారు. గతంలో నే ఈ విషయాన్ని సంబంధించి వైయస్ భాస్కర్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారన్నారు. మొత్తానికి ఈ విషయాలపై ఎవరే కానీ రాజకీయాలు చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, తోటం శెట్టి హరికృష్ణ, సర్వేశ్వర, బత్తెన శేఖర తదితర సంఘాలు ఉన్నారు.

## భవాని దేవి లంకారంలో చౌడేశ్వరి అమ్మవారు

**చెన్నూరు మేజర్ న్యూస్:**దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన చెన్నూరు పడమట వీధిలో వెలిసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. నాల్గోవ రోజు చెన్నూరు శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకములు,కుంకుమార్చన నిర్వహించారు.సాయంత్రం ఆరు గంటల నుంచి అమ్మవారు శ్రీ భవాని దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. నాల్గోవ రోజు కూడా వివిధ ఆలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ కడప : విభాగము**

**షార్ట్ టెండర్ ప్రకటన**

టెండర్ నోటీసు:-నెం. 09/ఇఇ /ఆర్ఇసి/కెడిపి 2023-24.తేదీ:-18-10 2023. వైయస్సార్ కడప జిల్లా నందు 289.83 లక్షల విలువగల వివిధ గ్రాండ్ తుల క్రింద మంజూరు అయిన 27 పనుల కొరకు సీలు చేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేదీ 26.10.2023. టెండర్ స్వీకరణకు చివరి తేదీ 31-10-2023 మ.3 గంటల వరకూ.

మిగతా వివరములకు మిగతా వివరములకు కార్యాలయ పనివేల యందు సంప్రదించవలసినదిగా సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్. కడప డివిజన్ కడప.

## జగనన్న ఆరోగ్య సురక్షను పరిశీలించిన గౌతమ్ రెడ్డి



**రాజుపాళెం మేజర్ న్యూస్:** అధికారంలోకి వచ్చిన వెంటనే జగనన్న ప్రజల వద్దకే అన్ని రకాల సేవలను తీసుకువచ్చారని వైకాపా మండల యువ నాయకుడు ముడియం గౌతమ్ రెడ్డి అన్నారు బుధవారం రాజుపాళెం మండలం టంగుటూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం ద్వారా మంచి పరిపాలన జగనన్న ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ వహించి గ్రామాల్లోనే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మంచి వైద్య సదుపాయాలను అందించడం జరుగుతుందన్నారు ప్రతినిత్యం సంక్షేమం అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ద్వారా మరిన్ని ప్రయోజనాలు ప్రజలకు చేకూరుతాయి అన్నారు రాజకీయాలకతీతంగా ఈ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు ఈ వైద్య శిబిరం ద్వారా మంచి వైద్య సదుపాయాలు మందులను ప్రజలకు అందించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి రాఘవేంద్ర కుమార్ తాహశిల్దార్ ఇందిర రాణి ఎంపీడీవో వెంకటరెడ్డి వైద్యులు హేమంత్ నజీర్ భాష వెంకటేశ్వర్ రెడ్డి మంజుల నిఖిల సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గోన వెంకటసుబ్బారెడ్డి ధని రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జగన్మోహన్ రాజుకు ఘనస్వాగతం పలికిన దొమ్మలపాటి రమేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఇటీవల రాజంపేట పార్లమెంట్ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చమర్తి జగన్మోహన్ రాజు బుధవారం మదనపల్లె పర్యటనకు విచ్చేశారు.ఇందులో భాగంగా నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అన్నమయ్య సర్కిల్ వద్ద ఆయనకు అపూర్వ స్వాగతం పలికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ముందుగా చమర్తి జగన్ మోహన్ రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కార్యవర్గ సమావేశం మరియు ఆత్మీయ సమావేశం నిర్వహించి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న విషయాలపై చర్చించారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే శాసనసభ ఎన్నికలకు టిడిపి శ్రేణులు ఇప్పటినుండే సమయాతం కావాలన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ నేపథ్యంలో మదనపల్లెలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన ప్రశంసలు వర్షం కురిపించాడు.అనంతరం దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రాజు తెలుగుదేశం పార్టీకి నమ్మదగిన నాయకుడు అన్నారు.ఆయన సమర్థతను గుర్తించి పార్టీ అధిష్టానం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,మండల అద్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,రామసముద్రం మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్,నిమ్మనపల్లి మండల అద్యక్షులు పుర్రా వెంకటరమణ,రఘునాథ్ నాయుడు,చంద్రశేఖర్,చుక్కా విజయ్ కుమార్,సికిందర్ మరియు మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట మండలం నాయనభావి పంచాయతీ రెడ్డివారిపల్లికి చెందిన చిటికి చిన్నపరెడ్డికి ఇటీవల కాలు ఆపరేషన్ జరిగి కాలుతొలగించడం జరిగింది. ఈ పరిస్థితిని గమనించిన స్థానిక మొరుసు కాపురెడ్డి సంఘం నాయకులు, యువనేత పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయ చంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన స్పందించి రెడ్డివారిపల్లికి వచ్చి చిటిక చిన్నపరెడ్డిని పరామర్శించి, ఆయనకు మనోధైర్యం కల్పించి, తన వంతు సాయంగా వైద్య ఖర్చులకు గాను రూ.20వేలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. అలాగే అదే గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఎంసీఏ చదువుతున్న విద్యార్థి వంగసం నరేష్ రెడ్డి చనిపోగా వారి తండ్రి రెడ్డప్ప రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు మానవతా హృదయంతో సాయం అందించిన దాసిరపల్లి జయచంద్రా రెడ్డిని పలువురు అభినందించారు.తంబళ్లపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అనేకసేవా కార్యక్రమాలు ధార్మిక కార్యక్రమాలకు విరాళాలను అందిస్తూ సేవారంగంలో ఆయన దూసుకెళ్తున్నాడు. నియోజకవర్గ వ్యాప్తంగా కులమతా లకు అతీతంగా ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న జయచంద్రారెడ్డిని తెలియజేసి అభినందిస్తున్నారు. మొరుసు కాపు రెడ్డి సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయనబావి సర్పంచ్ జయరాం రెడ్డి, ఎంపీటీసీ రామ సుబ్బారెడ్డి, శీలంవారిపల్లి సర్పంచ్ భీమగాని నాగిరెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి. దాదం లోకనాథ్ రెడ్డి, మెడికల్ స్టోర్ శంకర్ రెడ్డి, ఢిల్లీ కృష్ణారెడ్డి, తరుగోడు బాబు రెడ్డి, మురళి రెడ్డి, బయ్యా రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, భయ్యా రెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, జివి రమణారెడ్డి, మొలకలచెరువు మాజీ వైస్ ఎంపీపీ కే నరసిం హారెడ్డి, బి. శంకర్ రెడ్డి, మురళి రెడ్డి, బాబు రెడ్డి, భయ్యా రెడ్డి, ఢిల్లీ కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, మధుకర్ రెడ్డి, భాస్కర్, కోటిరెడ్డి నాగిరెడ్డి, శివ, రియాజ్, గుర్రప్ప, తదితరులు, పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



**సుండుపల్లి మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి జడ్పిటిసి ఇస్మాయిల్ వైసీపీ నాయకులు బాబు రెడ్డి,చింటూ రెడ్డి, ముదుకు బాబు రెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని సొంతవారిపల్లి నందు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, పాపన్న గారి బాబు రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డాక్టర్లు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని,గత నెల 30 జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం నుండి మండల ప్రభుత్వ వైద్యులు సునీల్ నాయక్ బృందం మండల వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతం చేశారని సంపూర్ణ సహకారాలు అందించారని తెలిపారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష విధివిధానాల గురించి కులాకుశంగా వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఆరోగ్య సిబ్బంది సచివాలయ వాలంటీర్లు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమాచారం వివరాలు అడిగి తెలుసుకుంటున్నారని ఇంటింటి సర్వే అనంతరం ప్రణాళిక బద్ధంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి . అలాగే హెల్త్ క్యాంపుల్లో అన్ని రకాల వ్యాధులకు పరీక్షల నిర్వహిస్తు సుమారు 105 రకాల మందులు కూడా బాధిత రోగులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి వైద్య పరీక్షల తర్వాత అవసరమైతే ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆసుపత్రులకు (నెట్వర్క్) మెరుగైన వైద్య సేవలు కూడా అందించడం జరుగుతుందని ఇప్పటివరకు మండలంలో వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న రోగులను గుర్తించడం జరిగిందన్నారు. అలాగే నిపుణులైన డాక్టర్ల చేత ఉచితంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు ,ఈసీజీ తో పాటు ఇతర పరీక్షలను చేసి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చేందుకు ఒక మంచి అవకాశంగా భావించి సామాజిక బాధ్యతతో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పి హెచ్ ఎస్ సి డాక్టర్ల బృందం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్పంచుకున్నారని తెలిపారు. అనంతరం మండల వైసీపీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో 108,104 మరియు ఇప్పుడు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు ప్రజలకు వైద్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందిని ఇలాంటి విప్లవాత్మకమైన మార్పులు రావడం ఎంతో సంతోషంగా ఉందని కావున జగన్మోహన్ రెడ్డి ఇంకా 10 సంవత్సరాలు ఆపైన ముఖ్యమంత్రిగా ఉంటే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్, ఎమ్మార్వో మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ నసీమా భాను సుండుపల్లి పి హెచ్ సి వైద్యులు సునీల్ నాయక్, రాయవరం పి హెచ్ ఎస్ సి వైద్యులు, ఎక్స్ ఎంపీటీసీ ముదుకు బాబు రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, జె సి ఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, ఈవోపీఆర్టి సురేష్ బాబు, వైసీపీ నాయకులు రామాంజులు రెడ్డి, నాగార్జున రెడ్డి,ఆశా వర్కర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,గృహసారుదులు, సచివాల య కన్వీనర్లు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సివి సుబ్బారెడ్డి కి అవినాష్ రెడ్డి ఘన నివాళులు



**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల ప్రాంత ప్రజలకు సుపరిచితుడు అయినటువంటి చవ్వ వెంకటసుబ్బారెడ్డి కి ఎంపీ అవినాష్ రెడ్డి బుధవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైయస్ మనోహర్ రెడ్డికి మామయ్య అయినటువంటి సివి సుబ్బారెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో స్వర్గస్తులు కాగా బుధవారం నిర్వహించినటువంటి సంతాప సభలో ఎంపీ అవినాష్ రెడ్డి హాజరైవారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించడం జరిగింది ఈ సందర్భంగా సివి సుబ్బారెడ్డి తో అవినాష్ రెడ్డి కి ఉన్నటువంటి అనుభూతులను నెమరు వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

**లింగాల, మేజర్ న్యూస్:** లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద కుడాల గ్రామంలో ఇంటింటా ఫీవర్ సర్వే,లార్వా సర్వే నిర్వహించి మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్- యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ మంచినీటి నిల్వలలో పెరిగే అనాఫిలిస్ దోమ మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. ఇంటి పరిసరాల్లోని చిన్న చిన్న నీటి నిల్వలలో పెరిగే ఏడిస్ దోమ డెంగీ చికెన్ గున్యా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. మురికి నీటి నిల్వలలో పెరిగే క్యూలెక్స్ దోమ బోదవ్యాధి. మెదడువాపు వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. దోమల వ్యాప్తిని అరికట్టుటకు తీసుకోవలసిన చర్యలు :మీ ఇంటి మురికి కాలువలో చెత్త చెదారం వేయకూడదు. మురికి నీరు ఎప్పుడూ పారినట్లు చూడాలి. కొళాయిల లీకేజి అరికట్టండి. లేకపోయినచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి జరుగును. ఎయిర్ కూలర్ లోని నీటిని వారానికి ఒకసారి మార్చాలి. మీ ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా చూడాలి. మురికి నీరు నిల్వలో వారానికొకసారి కిరోసిన్ ఆయిల్ లేక వాడిన ఇంజను ఆయిల్ చల్లండి దోమల పుట్టుక వుండదు.మీ ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరిచిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగును. అలాంటి వాటిని తొలగించండి.ఇంటి పై కప్పు వున్న ట్యాంకులకు మూత అమర్చాలి. లేకపోతే దోమలు గుడ్లు పెట్టి పెరుగుతాయి. నీటిని వారానికి పైగా నిలువ నివ్వకూడదు. వారానికి ఒకసారి నీరు మార్చి నింపుకున్నట్లయితే దోమల బెడద వుండదు. పూలకుండీలలో, ఇంటి పైకప్పుపై నీరు నిలువనివ్వకూడదు. సెప్టిక్ ట్యాంకు గ్యాస్ పైపులకు జాలీలు అమర్చండి. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను, పాత్రలను శుభ్రపరిచి తిరిగి నీరు నింపుకోవలెను. అనీ సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్. నాగేశ్వరి ఆశా కార్యకర్త చంద్ర కళావతి పాల్గొన్నారు.



## వైఎస్ కుటుంబంతోనే బలిజలకు మేలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** వైఎస్ కుటుంబ సభ్యులతోనే పులివెందుల నియోజకవర్గం లోని బలిజ సోదరులకు ఎంతో మేలు జరిగిందని రాయల్ కాపునాడు యువజన అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ విజయనగరం సామ్రాజ్యాధిపతి శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా టిడిపి నేత మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి), ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినంతరం రాజకీయ ఉపన్యాసించడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే బలిజలందరూ తెలుగుదేశంపార్టీ వైపు ఉన్నారనడంలో ఏ మాత్రం నిజం లేదని విమర్శించారు. బిటెక్ రవి తన రాజకీయ జీవితంలో ఏనాడు కూడా రాయలవారి విగ్రహానికి గానీ, చిత్రపటానికి గానీ పూలమాల వేసి నివాళులర్పించిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఈ డ్రామాలకు తెరలేపడం సిగ్గు చేటన్నారు. శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం పులివెందులలో ఏర్పాటు వెనుక సిఎం జగన్, ఎంపి అవినాష్ ల కృషి ఎంతో ఉందన్నారు. పులివెందుల పట్టణంలో బలిజ కులస్థులకు వన్నె తెచ్చిన పాలెం దొరస్వామి నాయుడు బాలికల హైస్కూల్ కోసం 7 ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారన్నారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అలాగే పులివెందులలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గంగమ్మ దేవర గురించి బిటెక్ రవి సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అనారోగ్యుల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** వైద్యం కోరకు లక్షల మంది వైద్య సిబ్బందితో రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి రాజంపేట మండలం మిట్టమీద పల్లి గ్రామం నందు సురక్ష కార్యక్ర మంలో రాజంపేట శాసనసభ్యులు మేడా డా వెంకట మల్లికార్జున్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట మండలం మిట్టమీద పల్లి గ్రామం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ఉన్న అనారోగ్య వ్యక్తులను గుర్తించే విధంగా జల్లెడ పట్టి వారికున్న ఆరోగ్య సమ స్యలను తెలుసుకునే మార్గాన్ని ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రివైయస్‌జగన్మోహన్ రెడ్డినని అన్నారు. ప్రతిపక్షాలు సీఎంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎంత ఖర్చైనా పర్వాలేదని లక్షల మంది వైద్య సిబ్బందితో ఇంటింటికి వెళ్లి అనా రోగ్యంగా ఉన్న వారిని గుర్తించేందుకు వాలంటీర్ల ద్వారా సిబ్బంది ద్వారా మంచి కార్యక్రమాన్ని అందుబాటులో తెచ్చి ప్రజలు బాగుంటే గ్రామాలు బాగుంటాయని గ్రామాలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని ఉద్దేశంతోఈ యొక్క కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాం న్నారు.సభ వేదిక వద్ద మాట్లాడిన అనంతరం రిజిస్ట్రేషన్ కౌంటర్,స్పాట్ కౌంటర్ ,రెఫరల్ కౌంటర్, ఓపిగదుల వద్ద వైద్యులు పరీక్షించే కౌంటర్లు,ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్,ఐ చెకప్ కౌంటర్లను, పౌష్టిక హార అవగాహనకోసం ఐసీడిఎస్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసిన స్టాల్ కౌంటర్ లను ఎమ్మెల్యే సం దర్శించి ఐదు మంది వైద్యుల సమ క్షంలో జరుగుతున్న సురక్ష కార్యక్ర మంలో వైద్యం కోరకు వచ్చిన వ్యక్తులతో ఆరోగ్య స్థితిగతులను తెలుసు కోని వైద్యులతో మాట్లా డారు. కార్యక్రమంలో అన్నమచార్య కాలేజ్‌చైర్మన్ చోప్పయల్లారెడ్డి ,రాజంపేట వైఎస్ ఆర్సిపి మండలాధ్యక్షులు రామ్మో హన్ నాయుడు , రాజంపేట మండలం జేసిఎస్ కన్వీనర్‌మంద రంగంగిరెడ్డి, రాజంపేట గవర్న మెంట్ హాస్పిటల డైరెక్టర్ హస్తవరం ఉమామ హేశ్వర్‌రెడ్డి,సత్యాల రామకృష్ణ ,సౌమ్యనాథ స్వామి దేవాలయంమాజీ చైర్మన్ అరిగెలసౌమిత్రి , డీసీఎం ఎస్ చైర్మన్ దండుగోపి, రాజంపేటజడ్పిటిసి దాసరి పెంచ లయ్యపోలి మురళిమోహన్‌రెడ్డి , పాపినేని విశ్వనాథ రెడ్డి , శంకర్ శెట్టి , ముక్క విశ్వనాథ రెడ్డి , పాల్గొన్నారు.

# ఊరూరా ఆరోగ్య సురక్షా కార్యక్రమం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు . ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సురక్ష కార్యక్రమం అందరికి అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆరోగ్యం పట్ల రక్షణగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి , జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,వైఎస్ఆర్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ, స్థానిక నాయకులు తొండ%శీ% రాజేంద్ర, శ్రీకారం శివయ్య,ఎంపిడిఓ జాషువ,వైద్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

**– సైకిల్ యాత్రకు టిడిపి ఎస్సీ సెల్ నాయకులు నీరాజనం**



**కమలాపురం మేజర్ న్యూస్ :** జగన్ మోహన్ రెడ్డిదుర్మార్గ కరమైన అరాచక పరిపాలనకు ప్రజలు చమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అన్నారు. అనంత నుంచి మంగళగిరి వరకు సాగుతున్న సైకిల్ యాత్ర బుధవారం కడప జిల్లా జీవి సత్రం వరకు చేరుకుంది. ఈ సైకిల్ యాత్రలో జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు. చంద్ర బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఈ సైకిల్ యాత్ర చేస్తున్నట్లు ఎమ్మెస్ రాజు తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు ఎక్కడ చూసినా ఎస్సీ ,బీసీలపై దాడులు జరుగుతున్నాయన్నారు మహిళలకు రక్షణ కరువు అవుతుందన్నారు వర్షాలు లేక రైతులు సాగునీరు అందించుకోవాలంటే విద్యుత్ కోతలు సాగు చేసిన పంటలు చేతికి వస్తాయా రావో అని ప్రస్తుతం రైతాంగం ఆందోళన చెందుతున్నారన్నారు ఈ సమస్యలన్నీ పక్కనపెట్టి వైకాపా ప్రభుత్వం టిడిపి వారిపై అక్రమ కేసులు పెట్టేందుకు చూపిస్తున్న శ్రద్ధ ప్రజలు రైతుల బాగోగులపై చూపించడం లేదన్నారు ఎక్కడ చూసినా ఇసుక మద్యం మాఫియా భూ దందాలు విచ్చలవిడిగా సాగుతున్నాయన్నారు ఇవన్నీ అరికట్టకుండా పిచ్చోడి చేతిలోకి రాయి ఇచ్చినట్లుగా జగన్ పాలన సాగుతుందన్నారు ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నేపాటి మల్లేష్ అధికార ప్రతినిధి టుంకూరు రామాంజనేయులు కమలాపురం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెరిన్ ప్రసాద్ జిల్లా కార్యదర్శి చంద్రాయుడు నగర ప్రధాన కార్యదర్శి రాయుడు మండల అధ్యక్షులు వెంకటసుబ్బయ్య తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏ ఒక్క రైతు నష్టపోకుండా చూడండి

**రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మధన్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గంవీరబల్లి మండలం. వంగిమళ్ళ లో కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రైతు నష్టపోకుండా చూడాలని బుధవారం రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) అన్నమయ్య జిల్లా కలెక్టర్ పీఎస్ గిరీషా ను కలిసి విజ్ఞప్తి చేశారు.గతంలో జరిగిన భూముల సర్వేలో చాలా మంది నష్టపోతున్న దృష్ట్యా తిరిగి రీ నోటిఫికేషన్ ఇచ్చి భూ మి అనుభవం లో ఉన్న రైతులతో సహా ఇతర రైతులూ డీకేటీ పట్టాదారులూ అందరికీ సమన్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.వారికి సమాధానంగా కలెక్టర్ గతంలో జరిగిన పొరపాట్లను సవరిస్తూ రీ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు తానే స్వయంగా పర్యటించి ప్రతి చిన్నసన్నకారుపేదరైతులకుఅనుభవదారులకు గరిష్ట పరిహారం అందేటట్లుగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు .వారితో పాటు వందల మంది బాధిత రైతులు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రతి పేదవాడి ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష..

**– వైద్యరంగంలో దేశంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం**



**కాశి నాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని గంగనపల్లె గ్రామపంచాయతీలో సర్పంచి బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చూపులేని నిరుపేదలకు కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో మైత్రి , తెలిపారు. బుధవారం గంగనపల్లె సచివాలయంలో జగనన్న సురక్షిత కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి దేవసాని సత్యనారాయణ రెడ్డి , వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు నల్లేరు విశ్వనాధ రెడ్డి , సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరవకుండా మ్యానిఫెస్టోలో ఇచ్చిన విధంగా బడుగు బలహీన వర్గాల వారికి అందరికీ, విద్యా వైద్యం, కాకుండా ఇంకా అనేక రూపాలుగా సహాయం చేసినందుకు ప్రతి ఒక్కరము రుణపడి ఉన్నామని, ఆయన రుణాన్ని తిరిగి ఓట్ల రూపంలో చెల్లించుకోవాలనిఆయనతెలిపారు. ఈ కార్యక్ర మంలో , ఎంపీడీవో, మైత్రి వివో పి ఆర్ డి రహీం , ఎమ్మార్వో, అంగన్వాడి సూపర్వైజర్లు , పాలూరి మహబూబ్‌బాషాబసిరెడ్డి రవిశంకర్ రెడ్డి పాలూరి వీరవల్లి కృష్ణారెడ్డి కొండారెడ్డి రోసి రెడ్డి ఆకు నారాయణ పల్లె సర్పంచ్ రాములమ్మ వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మండల అధికారులు పాల్గొన్నారు.



# జగనన్ననే మళ్ళీ సీఎం చేసుకుందాం

**అందరూ సమిష్టిగా పని చేద్దాం – జిల్లా జెసిఎస్ కన్వీనర్ కల్లూరి నాగేంద్రారెడ్డి**



**పోస్టల్ విడుదల చేస్తున్న జెసిఎస్ కన్వీనర్ కల్లూరి నాగేందర్‌రెడ్డి**

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** పేదల పక్షపాతిగా నిలిచిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని జెసిఎస్‌జిల్లా కన్వీనర్ కల్లూరి నాగేంద్రారెడ్డి అన్నారు.బుధవారం ఉదయం జమ్మలమడుగు టౌన్ వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయడంలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.జగనన్న కుల, మత పార్టీలు చూడకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నార న్నారు. జమ్మల మడుగు నియోజ కవర్గం ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. గతంలో టీడీపీ అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదు కాబట్టే ప్రజలకు వారిమీద నమ్మకం లేక గద్దె దింపారన్నారు.2014– 19 మధ్య చంద్ర బాబు ఇచ్చిన 600 హామీలు నెరవేర్చలేదని, కానీ 2019 నుంచి ఈ నాలుగేళ్ళల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఈ హామీలు, నవ రత్నాల వివరాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించా లన్నారు. ప్రజల అభిప్రాయాలను సేకరించాల న్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ,సచివాలయాలస్థాయిలో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేసి పల్లె నిద్ర చేపట్టాలన్నారు.ఈ కార్యక్ర మంలోప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, గృహసారథులు, మండల కన్వీనర్లు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇద్దరు టీడీపీ నేతల కలయిక అపురూపం



**రాయచోటి మేజర్‌న్యూస్ :** మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయ చోటి నియో జకవర్గ తెలుగుదేశం నాయ కులు సుగవాసి ప్ర సాద్ బాబును బుధవారం గాలి వీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధ్య క్షుడు చమర్తి జగన్మోహన్ రాజు మర్యాద పూర్వక ంగా కలిసి శాలువ కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు కు బొకే అందజేసి శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు టిడిపి నేత ప్రసాద్ బాబు. అనంతరం రాయచోటి టిడిపి పార్టీ స్థితిగతులపై వారిరువురూ చర్చించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో సుండుపల్లి రాయవరం వేములయ్య, సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్ రెడ్డి,మన్నేరు రామాంజనేయులు,మన్నూరు రాజశేఖర్, స్టూడియో ప్రసాద్,కిషోర్ చౌదరి,బండకింద మనోహర్,మాజీ కౌన్సిలర్ సహదేవా, టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట ఉపాధ్యక్షుడు కటారు శివ,బడిశెట్టి రవి,శరత్ గౌడ్,కోటి,సైఫుల్లా,వాజిద్,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

– అధికార వైఎస్సార్సీపీ కుట్రలను తిప్పికొడదాం – టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అధికార వైఎస్సార్సీపీ కుట్రలను తిప్పికొడతామని, తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి రాజంపేట పార్ల మెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు.రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బుధవారం ఆయన తొలిసారిగా మదనపల్లికి విచ్చేశారు.ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గం నాయకులు షాజ హాన్ బాషా ఆహ్వానం మేరకు బెంగళూరు బస్టాండులోని పార్టీ కార్యాలయానికి విచ్చేశారు.ఇందులో భాగంగా చమర్తి జగన్మోహన్ రాజును షాజహాన్ బాషా పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవలం బిస్తున్న విధానాలతో రాష్ట్ర పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.కేవలం కక్షపూరిత రాజ కీయాలకు పాల్పడుతు న్నారని ఆరోపిం చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని చక్కదిద్దాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం షాజహాన్ బాషా మాట్లాడుతూ తెదేపా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా జగన్మోహన్ రాజు నియామకం హర్షిణీ మన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఆయన నిర్విరామ కృషి చేశారని కొనియాడారు.ఆయన సేవలను గుర్తించి పార్టీఅధిష్టానం సరైన పదవిని అప్ప జెప్పిం దని కితాబు నిచ్చారు.ఇకపోతే యువగళం పాదయాత్రతో యువనాయకులు నారా లోకేష్ కు వస్తున్న ప్రజా ఆదరణను చూసి ముఖ్యమంత్రి జగన్ ఓర్చుకోలేకపోతున్నార న్నారు.దీంతో ఎలాగైనా వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపిని దెబ్బ కొట్టేందుకుకుట్రలు పన్నుతున్నారన్నారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా టిడిపి ప్రభం జనాన్ని అడ్డుకోలేరన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జునైద్ అక్బరీ, ఎస్.ఏ.మస్తాన్, పఠాన్ ఖాదర్‌ఖాన్,నాగూర్‌వలి,షంషీర్,నాదెండ్ల విద్యాసాగర్, నవీన్ చౌదరి, బాలు స్వామి,దొర స్వామి నాయుడు,రాటకొండమధుబాబు, మార్పూరి సుధాకర్‌నాయుడు,ఇంతియాజ్,బాలమాలిశేఖర్, రాజన్న,పూలకుంట్లహరిబాబు, రెడ్డి బూహ సీనా, నాగమణిటిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3డి ప్రింటింగ్ టెక్నాలజీదే భవిష్యత్తు

– మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు బుధవారం ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఆఫ్ 3డి ప్రింటింగ్,సి.యెన్.సి మేచినింగ్ అండ్ రోబిటిక్స్ ఫర్ ఇంజనీరింగ్ అప్లికేషన్సుపై వర్క్ షాపును విద్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో 3డి ప్రింటింగ్ కు డిమాండ్ పెరగనుందని,ఈమేరకు దానికి సంబంధించిన అప్లికేషనుకు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగాఆసుపత్రుల్లో మానవ అవయవాల ట్రాన్స్ ప్లాంటేషన్ కోసంత్రీడీ ప్రింటింగ్ అవసరం కావచ్చునని, ప్రస్తుతం దీనిపై టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ ఉంటుందన్నారు. వేగం, సామర్థ్యం, సరళత,డిజైన్ ఫ్రీడం, విశ్వసనీయత, కచ్చి తత్వం వంటి అనేక ప్రయోజ నాల కారణంగా ఈ టెక్నాలజీ వినియో గం భవిష్యత్తులో విపరీతంగా పెరగబో తోందని ,విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగ్గా ఉంటాయన్నారు.అంతే కాకుండా కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ (సీఎన్‌సీ)మెషిన్లవాడకం రోజురోజుకు ఎక్కువవుతోంద న్నారు.మెకానికల్ రంగంలో రోబోటిక్స్ భవిష్యత్లో అత్యున్నత స్థానంలో నిలుస్తుందని, విద్యార్థులువీటిపైఅవగహన పెంచుకొని పరిశోధనలుచేయాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్, కన్వీనర్లు జగన్నాథ్ పట్టార్, రాఘవేంద్రరాఘవేంద్ర,కో–కన్వీనర్ నగేష్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రజల శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

– రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవడమే లక్ష్యం – మదనపల్లె నియోజకవర్గం బాధ్యులు ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని,కావున 2024 ఎన్నికల్లో రాహుల్ నాయకత్వాన్ని బలపర్చి కాంగ్రెస్ విజయానికి ప్రజలు అండగా నిలస్తే తాము ఎప్పటికి మీకు అండగా ఉంటామని జిల్లా అధ్యక్షులు అల్లా బక్షు అన్నారు.బుధవారం కోళ్ళబైలు గ్రామ పంచాయతి బాబు కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అల్లా బక్షు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నకృష్ణ,జిల్లా ఆర్టిఐ అధ్యక్షులుపి.అమీర్,జిల్లా సోషల్ మీడియా చైర్మెన్ నరేష్,రాయచోటి మహిళా అధ్యక్షులు వై.వి. రమణమ్మ, బీసీ ఉపాధ్యక్షులు హబీబ్,రాయచోటి మండల అధ్యక్షులు నూరుల్లా హాజరయ్యారు. ఇందులో భాగంగా షమీవుల్లా, రిజ్వానా, షబ్బీర్, రియాజ్, మణి, చిన్ను,నిజాం, సుహేల్,నాసిర్, చోటు,రియాజ్ తోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన అందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు చెప్పారు.ఈ సంద ర్భంగా షేక్ అల్లా బక్షు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం బాధ్యులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యం లో మదనపల్లి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అందరూ కలసిరావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజా హితం కోసం కార్యక్రమాలు అమలు చేస్తుంద న్నారు.అనంతరం నియోజక వర్గం బాద్యులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఘనమైనచరిత్ర ఉందని గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి అందరి కళ్ళ ముందు ఉందన్నారు.కాంగ్రెస్ నాయకత్వన్ని నమ్మి పార్టీలోకి చేరిన వారు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటామన్నారు.అంతే కాకుండా స్థానిక సమస్యలను గుర్తించి వారి పరిష్కారం కోసం ముందుంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపిందన్నారు.వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో హస్తం ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,వై.సురేంద్రరెడ్డి,బీసీ నాయకులు చలపతి,డాక్టర్ ఎస్.కే.బాషా, మహబూబ్ పీర్,మహమ్మద్ రఫీ,మహమ్మద్ అలీ,సీనియర్ నాయకులు వెంకటరమణ, బొమ్మిశెట్టి సుధాకర్, బక్షులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన : వివిధ పథకాలపై కళాజాత ప్రదర్శన..

**వల్లూరు మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నా బార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనప్రభుత్వపథకాలపై బుధవారం కొమ్మన పల్లి గ్రామంలో కళాజాత ద్వారా ప్రదర్శన నిర్వహించారు,గ్రామీణబ్యాంక్‌ద్వారా ప్రజలు, రైతులు, పొదుపు సంఘాల మహిళలకు అందిస్తున్న రుణాలను వివరించారు, ప్రధానమంత్రి సామాజిక భద్రత పథకాలు భీమా వల్ల ఖాతాదారులకు భద్రత తదితం విషయాలనుకళాజాతబృందం ద్వారా ప్రజ లకుఅర్థమయ్యేరీతిలోవివరించారు, పాటలు మ్యా జిక్ షోల ద్వారాప్రజలనుఈ కళాజాత బృందం ఆకట్టుకుంది, వల్లూరుఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగ ముని నాయక్, ఫీల్డ్ అధికారి కుమార్, మెసెంజర్ రవికుమార్‌బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు..



## లక్కీ డ్రిప్పు స్కీంలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం



లక్కీ డ్రిప్పులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న ఆర్టీసీ డిఎం పి.వి ప్రవీణ్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** లక్కీ గిప్ట గిఫ్ట్ సిమ్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన ఆర్టీసీ డిఎం పివి ప్రవీణ్ చేతుల మీదుగా అందజేశారుబుధవారంజమ్మలమడుగుడిపోనందుడిపో మేనేజర్ ఆధ్వర్యంలో 01.09.2023 తారీకు నుండి జమ్మలమడుగు – తాడిపత్రి రూట్ నందు అమలు చేయబడిన " గిఫ్ట్" స్కీమ్‌లో భాముగా 18.10.2023 తారీకున లక్కీ డిప్పులో గెలుపొందిన ప్రయాణికులకు బహుమతులు ఇవ్వడ మైనది వారి వివరములు1. మొదటి బహుమతి శ్రీమతి కె. ధర్మ వేణి జమ్మలముడుగు. 2. రెండవ బహుమతి శ్రీమతి కె కావ్యంజలి అంకి రెడ్డి పల్లి. 3. మూడవ బహుమతి వి .నరసింహులు , జమ్మలమడుగు. మరియు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు జమ్మలమడుగు – తాడిపత్రి రూట్ నందు గల బస్సుల లో ప్రయాణము చేసి , మీ ప్రయాణము అయిపోన తరువాత మీయొక్క టికెట్ వెనకాల మీ పేరు ఫోన్ నెంబరు రాసి బస్సులో గల గిఫ్ట్ బాక్స్ నందు వేసి లక్కీ డిప్పు నందు మీరు కూడా బహుమతులు అందుకునే సదవకాశమును వియోగించు కోవలెను అని కోరుచున్నాము.డిపో మేనేజర్, ప్రవీణ్ తెలిపారు

## కడప నగర అభివృద్ధిని గాలికి వదిలేసిన డిప్యూటీ సీఎం

కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి



**కడప సిటీ మేజర్‌న్యూస్:** కడప నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న క్రేజ్‌ని చూసి ఓర్వలేక పోతున్నఎమ్మెల్యే అంజాద్ భాష అని కడప టిడిపి ఇన్చార్జ్ ఆర్ మాధవి రెడ్డి తెలిపారు.బుధవారంవిలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూకడప నగరాభివృద్ధి గాలికి వదిలేశారని తెలిపారు. కడప నగరంలో వైఎస్ఆర్సిపి దౌర్జన్యాలు, ఆరాచకాలు చూసి నగర ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అని అన్నారు.నగరంలో ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.నగరంలోని ఏ వీధికి, ఏ సందుకి వెళ్లిన రోడ్లు కాలువలువేయలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతానని అంజాద్ బాషా కు భయం పట్టుకుందని అన్నారు.మైనార్టీ మంత్రిగా ఉండియాకూబ్ సాహెబ్ మసీదు స్మశాన వాటిక గురించి ఇప్పటి వరకు అంజాద్ భాష నోరు మెదపడం లేదని తెలిపారు. ఇజ్రాయిల్‌లోముస్లింలపైఅమానుష ఘటనలుజరుగుతావుంటే సాటి ముస్లింగా స్పందించాల్సింది పోయి, బర్తడేలు కేక్ కటింగ్ లకు అంజాద్ బాషా పరిమితమయ్యాడని తెలిపారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నాయకుల పైన బురద చల్లడం మానేసి నగర అభివృద్ధి కోసం దృష్టి పెట్టాలని కోరారు.

## లెప్రసి వాసులకు గృహ నిర్మాణ నీటి సదుపాయాలు హామీ

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** మంగళవారం రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామపంచాయతీ లెప్రసి కాలనీ వాసులు ప్రభుత్వ విప్, శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి గృహ నిర్మాణ, నీటి సదుపాయాల సమస్యలను ఫోన్ ద్వారా తెలపగా తక్షణమే స్పందించి, బుధవారం మధ్యాహ్నం లెప్రసీ కాలనీల వారి కోసం పర్యటించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు వారి సమస్యలును, నీటి సదుపాయాలును వేగంగా అమలుచేయాలని,అధికారులనుఆదేశించారు.వైస్ఎంపిపి రామిరెడ్డి ధ్వజ రెడ్డి, ఎంపీటీసీషఫీ,మల్లు రెడ్డయ్య రెడ్డి, రవి , ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీశారదానిలయం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

"శారదానిలయం విద్యార్థులు జాతి రత్నాలు" - పాఠశాల వ్యవస్థాపకులు బయపురెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అత్యున్నత విద్యా ప్రమాణాలతో , క్రమశిక్షణ, అంకితభావం, విద్య, విలువలు, విశ్వసనీయతే ప్రమాణాలుగా ఐదు దశాబ్దాల క్రితం మారుతి హాల్ ఎదురుగా స్థాపించబడిన శ్రీ శారదా నిలయం ఉన్నత పాఠశాల, కష్టించేతత్వం గల విద్యార్థులు, అంకితభావం, జవాబుదారీతనం గల ఉపాధ్యాయ బృందం సహకారంతో నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు నామమాత్రపు ఫీజులకే అందించామని, పాఠశాలను ఉన్నత స్థాయికి చేరేలా కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని, తమ పాఠశాలలో చదివి 1981 - 1990 కాలంలో ఒకటవతరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు, దాదాపు 30 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుపుకొని తమచిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకొని, పాఠశాల వ్యవస్థాపకుడిగా నాకు గౌరవాన్ని ఇచ్చి, సాదరంగా ఆహ్వానించి ,ఘనంగా సన్మానం చేయడం తనజీవితంలో మర్చిపోలేని అనుభూతిని మిగిల్చిందని, ఈ పాఠశాలలోవిద్య నేర్చుకున్న విద్యార్థులు ఎంతోమంది విదేశాలలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా, ఉపాధ్యాయులుగా, వ్యాపారులుగా, పాత్రికేయులుగా, సంఘ సేవకులుగా సమాజానికి ఇతోదిక సేవలు అందిస్తుండడం అభినందనీయమని, వారందరికీ తన ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని శారదానిలయం వ్యవస్థాపకులు కరస్పాండెంట్ బయపురెడ్డి పేర్కొన్నారు. శ్రీశారదా నిలయంఉన్నత పాఠశాలలో 1981-1990 బ్యాచ్ పూర్వవిద్యార్థులు, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బయపురెడ్డి, సతీమణి టీచర్ ఆలోస్నమ్మతో కలిసి ఫ్రెండ్ షిప్ కేక్ కట్ చేసి విద్యార్థులకు అందించారు. అనంతరం ఉపాధ్యాయుల స్ఫూర్తిప్రదాత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి గురుపూజోత్సవం నిర్వహించారు. తదనంతరం పూర్వ విద్యార్థులు బయపురెడ్డి దంపతులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందించారు. తమ ప్రథమ గురువుకు పాదాభివందనం చేసి, ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కరీంనగర్ నుండి విచ్చేసిన పూర్వ విద్యార్థి అబుల్ కలాం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మిమిక్రీ అందరినిఅలరించాయి. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , పూర్వ విద్యార్థులు పాత్రికేయులు చంద్ర మోహన్ రెడ్డి ,అబుల్‌కలాం, శస్త్రసురేంద్ర,వీరప్రకాష్ ,మధు, మహేష్, రాము, రవి, త్రివేణి ,ముని, సుజ్ఞాన్ , అంజి , ఉల్లి మెల్ల జగదీష్, నరేంద్ర, ప్రవీణ్, జనార్ధన్,భాస్కర్,సురేష్, త్రివేణి ,షేక్షా, షాహిదా, సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రాజును సన్మానించిన పి.సురేంద్ర యాదవ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా బుధవారం మదనపల్లి పర్యటనకు విచ్చేసిన చమర్తి జగన్మోహన్ రాజును మదనపల్లి పట్టణం,తిరుపతి రోడ్డులోని రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ శాలువా,పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిత్య కృషివలుడు జగన్మోహన్ రాజు అని,పార్టీ అభివృద్ధి కోసం ఆయన అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. అటువంటి వ్యక్తి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులు కావడం శుభపరిణామమన్నారు. ఆయన ఆధ్వర్యం లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమిష్టిగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని,ద్వారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. అధినేత చంద్రబాబు,యువనేత నారా లోకేష్ సూచనలు,సలహాల మేరకు పనిచేసి రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజక వర్గాల్లో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్,రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,బెస్త సాధికార సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్,మొటుకు శివ,దుబ్బిగాళ్ల భాస్కర్, అలం వల్లి తదితరులు పాల్గొన్నారు.

# బాబుతో నేను భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** బాబుతో నేను భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి సమస్యలను వివరించిన టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి బుధవారంజమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో బాబుతో నేను, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా కేసులలో ఇరికించి నీది నిజాయితీకి సంకెళ్లు వేయడం జరిగిందని అన్నారు వైసీపీ ప్రభుత్వంలో నీతి నిజాయితీ పనికిరాదని అన్ని అక్రమాలు కావాలని అన్నారు అనంతరం స్థానిక దస్తగిరి స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు చేసి 151 టెంకాయలు కొట్టి చంద్రబాబు ఆయురారోగ్యాలతో త్వరగా బయటకు రావాలని ప్రార్ధన చేశారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ,ఈ ప్రభుత్వంలో పెరిగిన నిత్యావసర ధరలు వాటి ప్రభావం సామాన్యులపై ఏ విధంగా ఉందో తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ప్రజలకు తెలుగుదేశం పార్టీ ద్వారా చేసే మేలును తెలిపే కరపత్రం పంపిణీ చేస్తూ వివరించారు. ఈ కార్యక్రమంల మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,లక్ష్మీనరసింహారెడ్డి, బాల పుల్లారెడ్డి, అన్వర్ భాష,నజీర్,దస్తగిరి, గౌస్ మోదిన్, గైబు, షేక్షావలి,మురళి,మునేసులు, సంజీవ, చిన్న, నవీన్ రాయల్,జాకీర్,శ్రీనివాసుల్‌రెడ్డి,శంకర్, మునిస్వామి,ఫిలిప్,పుల్లన్న,రాజారెడ్డి, మహేంద్ర, మస్తాన్‌వల్లి,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



## చెన్నూరులో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ



**చెన్నూరు మేజర్‌న్యూస్:** బాల్య వివాహాల వల్ల బాలల శారీరక,మానసిక ఎదుగుదల దెబ్బతిని భవిష్యత్తు నాశనమవుతుందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,సీడీపీఓ రమాదేవి అన్నారు. చెన్నూరులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,పోలీసులు,వైద్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసులతో కలిసి బాల్య వివాహ రహిత భారతదేశం అనే నినాదంతో బుధవారం ఎంపిడిఓ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. చెన్నూరు బస్టాండ్ లో మానవహారంగా ఏర్పడి బాల్య వివాహాల నిషేధం గురించి ప్రకటించిన ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా వారు బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం నేరమని వివాహాలు చేసిన వారికి చేయించిన వారికి శిక్షలు తప్పవన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలలో మరింత అవగాహన కల్పించవల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే పోలీసులకు, సర్పంచి లేదా అంగన్వాడీ టీచర్లకు తెలియ చేయాలని సూచించారు. ఈ ర్యాలీలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ, ఏఎస్ఐ జాకీర్ హుస్సేన్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ,డాక్టర్ చెన్నారెడ్డి, ఏపియం గంగాధర్,మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,సర్పంచ్ వెంకట సుబ్బయ్య,పిచ్చయ్య,మహిళా పోలీసులు,ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## దసరా సెలవులు సద్వినియోగం చేసుకోండి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు దసరా సెలవులలో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞాన వంతులు కావాలని విశ్రాంత డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓడాక్టర్‌మార్కరెడ్డిసూచించారు. బుధవారం స్థానిక గ్రంథాలయములో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం తో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రానిస్తారన్నారు. అలాగే జె వివి జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీమ్ వల్లి విద్యార్థులకు ఆంగ్ల భాషలో గ్రామర్ పై శిక్షణ నిచ్చారు. విద్యార్థులు ఆంగ్లములో మాట్లాడటం సాధన చేయాలని సూచించారు. సెలవులలో విద్యార్థులు గ్రంథాలయనికి వచ్చి అందుబాటులోని పుస్తకాలను చదవాలని గ్రంథాలయ అధికారి అఫ్రిది విద్యార్థులను కోరారు. రాష్ట్ర పతి అవార్డు గ్రహీత దాదాపీర్, ఉపాధ్యాయులు పీర్ బాషా పాఠకులు ఖదీర్ బాషా, ఖాజావలి, మునవర్, యస్విత, అయిమన్, లాస్య పాల్గొన్నారు.

## శ్రీ ధనలక్ష్మి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నాలుగవ రోజు మండల కేంద్రమైన దువ్వూరులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీ ధనలక్ష్మి అలంకారంలో కొలువు తీర్చారు. శ్రీ ధనలక్ష్మి అమ్మవారిగా కొలువుదీరినవాసవిమాతనుదర్శించుకునేందుకుపెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు. అమ్మవారినిదర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు ,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల సామాజిక న్యాయంకై సంతకాలు సేకరణ..



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడులోని వైయస్సార్ సర్కిల్ నందు దళిత హక్కుల సామాజిక న్యాయంకై డిసెంబర్ 4న చలో ఢిల్లీ సందర్భముగా భారత రాష్ట్రపతికి సంతకాల సేకరణ అందజేత భారత రాష్ట్రపతి ద్రౌపతి మురుమకి వ్యవసాయ కార్మిక సంఘం కుల వ్వ విక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం కలసపాడు మండలంలోని మూడు రోడ్ల సర్కిల్లో బస్టాండ్ వద్ద ప్రజా సంఘాల నాయకులు ప్రారంభించారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు స గిలి గురవయ్య కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు డి ప్రవీణ్ కుమార్ హ వజ్ సంఘం నాయకులు నాగూర్ వల్లి హుస్సేన్ పీరా మహిళా సంఘం మండల సభ్యురాలు మాణిక్యమ్మ తదితరులు ప్రారంభించారు

## బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా వై నవీన్



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నవీన్ ని నియమిస్తూ బిజెపి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ తెలియజేశారు. తన నియమాకానికి కృషిచేసిన బిజెపిరాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి పురుద్వేశ్వరికి సంఘటన మంత్రి మధుకర్ జికి కడప జిల్లా అధ్యక్షులువంగలశశిభూషణ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, బిజెపి పార్టీ తనపై నమ్మకంతో ఎగ్జిక్యూటివ్ మెంబర్ నియమించినందున తన వంతు శక్తివంచన లేకుండా పార్టీకి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# 6వ ఏపి షూటింగ్ బాల్ అసోసియేషన్ ఛాంపియన్షిప్-23 పోటీలు ప్రారంభం



**కెవిపల్లి మేజర్‌న్యూస్:** స్థానిక మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఛాంపి యన్షిప్-23 పోటీలు పాఠశాల ప్రధానో పాధ్యాయులు వైవిరమణ అధ్యక్షతన ప్రారంభ మయ్యాయిపై కార్యక్ర మానికిముఖ్యతిథిగా గజ్జెల శ్రుతి శీను రెడ్డి హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని, వీరిక శారీరకదారుఢ్యం తో పాటు మానసికొల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. పై పోటీలలో 20 జిల్లాల నుండి జట్లు పాల్గొన్నాయి. అందులో బాలుర జట్లు 18, బాలికల జట్లు 12, పై పోటీలలో సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.. పై కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ కార్యదర్శి పరశు రాముడు , స్కూల్ గేమ్స్ కార్యదర్శి వసంత, మండలవిద్యాశాఖ అధికారి రెడ్డిభాష, సర్పంచ్ రమణమ్మ, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రమణా రెడ్డి, కార్యదర్శి నరేష్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగరాజ్ , నోబుల్ టీచర్స్ ప్రెసిడెంట్ రెడ్డి రమేష్, సిఎ ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రెసిడెంట్ పచార్ల సుధాకర్, పిడి లు, ఇతర జిల్లా ల కార్యదర్శి లు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు

# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు రూరల్. టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

**కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.**

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

# చంద్రబాబు విడుదల కావాలి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో విడుదల కావాలని పట్టణ నందమూరి యువసేవా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ ఆధ్వర్యంలో బుధ వారం 39 వ రోజు బాబు తోనే మేము అంటూ స్థానిక మడూరు బైపాస్ రోడ్ నందు ప్లకార్డుల(ప్రకటనా పత్రాలు)తో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శి తాటి సుధాకర యాదవ్, కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మిదేవి రావమ్మ...మమ్మేలుకోవమ్మా

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ధనలక్ష్మిదేవి రావమ్మ... మమ్మేలుకోవమ్మా... అంటూ పాత మార్కెట్ లో వెలసిన శ్రీ లలితా దేవి, రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పాల్గొన్న భక్తులు వేడుకున్నారు. దసరా ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు బుధవారం రతనాల స్వామి ఆలయంలో ధనలక్ష్మిదేవి అలంకారం నిర్వహించారు.



# గజలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవీ మాత



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాల నిర్వహణలో దేశవ్యాప్తంగా రెండవ మైసూరుగా ఖ్యాతి నెక్కిన ప్రొద్దుటూరు పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో నాలుగవ రోజుబుధవారం గజలక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరం

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చౌడూరు సచివాలయం కి చెందిన చౌడూరు కాకిరేణిపల్లె రంగసాయపురం చెందిన ప్రజలకు చౌడూరు లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద మండల అభివృద్ధి అధికారి కుల్లాయమ్మ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఈ వైద్య శిబిరం లో 417మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్య లకు డా.హనీఫ్ బాబ డా. ఇలియరాణి డా.శ్రీకాంత్ డా. షేక్ జరీనా డా.షేక్ హూసేన్ భాష , ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ సునీల్ బాబు సేవలను అందించారు .మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఐసీడీయస్ వారు సూపర్ వైజర్ ఈశ్వరి ఆధ్వర్యాన పోషకాహార కౌంటర్ ను ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహార పదార్థాలను కౌంటర్ లో ప్రదర్శించినారు. ఈ కార్య క్రమంలో వై యస్ ఆర్ సీపీ జిల్లా కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి చౌడురు సర్పంచ్ యన్. చంద్రుడు ఉపసర్పంచ్ పల్లా లక్ష్మినారాయణ రెడ్డి కాకి రేణీ పల్లె సర్పంచ్ ఉండేల గురు లక్ష్మి దేవి ఉండేల క్రుష్ణారెడ్డి ఏఓ బాలయ్య పంచాయతీ కార్యదర్శులు వెంకట రమణ,మస్తాన్.వీఆర్వో నాయుడు హెచ్ ఈ శోభరాణి సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్, చంద్ర కళ , ఫార్మాసిస్టు శ్రీధర్, డీ ఈ ఓ దేవరాజ్, ప్రసన్న ఆరోగ్య సిబ్బంది గౌతమి వేదావతి చంద్ర శేఖర్ సుబ్బయ్య లక్ష్మినారాయణ ఆరోగ్య మిత్ర కెజియ .సచివాలయ సిబ్బంది ఆశా కార్యకర్తలు వెంకట సుబ్బమ్మ పద్మావతి అంగన్ వాడీ కార్యకర్తలు క్రుష్ణవేణి బాల దస్తగిరమ్మ గీతా వెంకట సుబ్బమ్మ అనసూయ ప్రజలు పాల్గొన్నారు.



# రామకృష్ణ మఠం ఆధ్యాత్మిక కేంద్రం...

– ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎన్ అరవింద రెడ్డి

**తంబళ్లపల్లి,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి మండల కేంద్రంలోని టీఎన్ కుటుంబీకుల భవనంలో బెంగళూరుకు చెందిన రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎన్ అరవింద రెడ్డి తెలిపారు. బుధవారం టి ఎన్ బంగ్లాలో మండలంలోని ప్రముఖులు, ప్రజల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఈ భవనంలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని సభికులను సలహాలు అడిగారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుతోపాటు స్థానికంగా నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని బంగ్లాలో మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం తో పాటు కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయని సూచించారు. అదేవిధంగా రైతులకు సేంద్రియ ఎరువుల వ్యవసాయం సూచనలు సలహాల కేంద్రంగా చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సమస్యలన్నిటిపై అరవింద రెడ్డి సానుకూలంగా స్పందించి ఆధ్యాత్మిక కేంద్రంతోపాటు మీరిచ్చిన సలహాల మేరకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా బెంగళూరు రామకృష్ణ మఠం గురువులు బరిగేష్ ఆనంద్ జీ, బోధ స్వరూపానంద జీ, కడప జిల్లా రామకృష్ణ మఠం గురువులు అనుపమానందజీ, స్వామి శంకరాశం జీలు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన తంబళ్లపల్లిలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేయడానికి సంకల్పించిన టిఎన్ అరవింద రెడ్డికి మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత తో మానసిక సమస్యలను అధిగమించటం తో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలకు జీవం పోసినట్లేనని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని పలువురుపెద్దలు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

# శ్రీమహాలక్ష్మి అలంకారంలో సర్వమంగళా దేవి అమ్మవారు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రులు లో భాగంగా బుధవారం నాల్గవ రోజు శ్రీమహా లక్ష్మి అలంకారంలో సర్వమంగళా దేవి అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ ,ధర్మకర్త మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ ప్రధాన అర్చ కులు శ్రీ హరి స్వామి ఆధ్వ ర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వ హించారు. భక్తులు పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహిం చారు. తొమ్మిది రోజులు పాటు అమ్మవారు రోజుకు ఒక్కొక్క అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని అర్చకులు శ్రీ హరి స్వామి తెలిపారు. చివరి రోజున అమ్మ వారు పురవీధుల గుండా ఊరేగింపు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూర్యుడు నాయక్,సుధాకర్ రెడ్డి,ఓబుల్ రెడ్డి, సుదర్శన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీక్ష, గాయత్రి, మంత్ర పుష్ప హెూమాలు

### ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందల పట్టణ పరిధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్ర మహెూత్సవాల్లో భాగంగా బుధ వారం దీక్ష హెూమం, గాయత్రి హెూమం మరియు మంత్రపుష్పం హెూ మాలు వేద పండితులచే హెూ మాలు నిర్వహించారు. వాటి లో భాగంగా ఆర్యవైశ్య సం ఘ అధ్యక్షుడు కొత్త రవి కుమార్ అధ్యక్షతన ఉభయ దారులు దుద్దే పుల్లయ్య , కుమారి ల దంపతులచే మరియు ఇతర ఉభయదారులచే దీక్ష హెూమం గాయత్రీ హెూమం మరియు మంత్రపుష్ప హెూమం సాంప్రదాయబద్ధంగా సౌభాగమానంగా శాస్త్రవేత్తంగా ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేవి అనుగ్రహంతో సమస్త జనుల సుఖశాంతులను కోరుతూ ఈ హెూమాలను నిర్వహించడం జరిగిందని అదేవిధంగా రానున్న రోజులలో కూడా నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించబడునని ఉభయ దారులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందులలో కడప మెయిన్ రోడ్డు దగ్గర పాత రాజా రెడ్డి ఆయిల్ మిల్లు స్థల ప్రాంగణంలో పురపాలక ఇన్చార్జి వైయస్‌మనోరెడ్డి యువ నాయకుడు డాక్టర్ వైఎస్ అభిషేక రెడ్డి పులివెం దుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్, చిన్నప్ప పులివెందుల స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పురుషోత్తం డేనియల్ కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి పార్నపల్లి కిషోర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరిగినది. ఈసందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లా డుతూ ఎగ్జిబిషన్ కు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పాటించి ప్రజల మండలాలు పొంది ఎగ్జిబిషన్‌వ్యాపారకార్యక్రమాలనునిర్వహించుకోవాలని సూచనలు సలహాలు అందించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు వైకాపా నాయకులు పాల్గొన్నారు



# కురబ సంఘం ఏపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బెలే రెడ్డిప్రసాద్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంటుగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన బెలే రెడ్డిప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఈనెల 15వ తేదీ (ఆదివారం) బి.కొత్తకోట మండలం,హార్సిలీహిల్స్ నందు జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. గతంలో కురబ సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనరల్ సెక్రెటరీగా, అన్న మయ్య జిల్లా సెక్రెటరీగా,సోమల మండలం అధ్యక్షులుగా పనిచేశారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆశీస్సులతో బీసీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం బెలే రెడ్డిప్రసాద్ కురబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటుగా తనను నియమించడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు,సంఘం ఎలక్షన్ కమిటీ చైర్మన్ నెమలివరపు ఈశ్వరయ్య, కురవసంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాన న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురబల సంక్షేమం,శ్రేయస్సు కోసం తనవంతు కృషి చేస్తాన న్నారు. విద్య,వైద్యం,రాజకీయంగా కురబలకు మరి ంత ప్రాధాన్యత లభించేందుకు ప్రత్యేక కార్య చరణ చేపడతామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో బెలేరెడ్డిప్రసాదుకు కురబకుల బాంధవులు,ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా భరతమాత అలంకారంవాసవి మాత దేవికి ప్రత్యేక పూజలు..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు మండల పరిధిలో వాసవి కన్యకాపరమేశ్వరిఆలయంలో (అమ్మవారి శాల) లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం నుంచి అమ్మవారికిప్రత్యేకపూజలునిర్వహిం చారు. సాయంత్రం వాసవి మాత భరతమాత అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు..

# గాయత్రి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వెలసినటువంటి ఆర్యవైశ్యులఆరాధ్యదైవంవాసవి కన్యకా పర మేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల వేడు కలు అత్యంత వైభవంగా నిర్వహి స్తుండగా నాలు గవ రోజు సాయంకాల సమయాన శ్రీ గాయత్రి దేవి అలంకారంలో వాసవి దేవి భక్తులకు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. వాటిలో భాగంగా ఉదయాస్తవాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ధూపదీప నైవేద్యాల తో అనంతరం వైభవంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు దేవి నామస్మరణలతో ఆలయ లో తమ భక్తులను చెల్లించుకోవడం జరిగింది. అదేవిధంగా సాయంకాల సమయాన వాసవి అమ్మవారు గాయత్రి అలంకారంలో శోభాయమానంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన నాని ఇచ్చారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించగా అనంతరం అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ద్విచక్ర వాహనం నడపాలి

### ఎస్సై కొండారెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహన ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడిపి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఆయన బుధవారం మండలంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాల తనిఖీ నిర్వహించి వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రామాపురం మండలం ఎక్కువ భాగం జాతీయ రహదారులు ఉండడంతో అధిక సంఖ్యలో వాహనాలు రద్దీ ఎక్కువగా ఉంటుందని ద్విచక్ర వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలు నడపాలని ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన ద్విచక్ర వాహనదాలను కోరారు. ప్రమా దాలు జరిగిన ఎక్కువ మంది ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేకుండా తన విలువైన ప్రాణాలు ఎంతోమంది కోల్పోయారని అలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని ఆయన కోరారు. అంతేకాకుండా వాహనదారులు మద్యం మత్తు పదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని వాహనానికి సంబంధించిన ఆర్ సి లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని వాహనదా రులను తెలిపారు. సీట్ బెల్ట్ కూడా తప్పక ధరిం చాలని ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని ప్రతి ఒక్కరు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన హెచ్చరించారు. ప్రమాదాలు జరిగిన స్థలాలు వాటి ఫోటోలను ప్రజలకు చూపించారు.

# మహాలక్ష్మి దేవిగా రెడ్డెమ్మ తల్లి



**గుర్రం కొండ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం ,చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న రెడ్డమ్మ దేవత దేవస్థానం నందు దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తుల కు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచా మృత అభిషేకం నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో శ్రీ అమ్మవారి ఉత్సవ మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తదుపరి సామూహిక కుంకుమార్చన నిర్వహిం చడమైనది. ఐశ్వర్యానికి అధిష్టాన దేవత అయిన అభయ హస్త ముద్రలో ఉన్న ఈతల్లినిఆరాధిస్తే అష్టైశ్వర్యాలు , సకల సంపదలు చేకూరు తాయని అర్చకులు మహాలక్ష్మీ దేవి యొక్క విశిష్టతను భక్తులకువివరించారు పూజ లోపాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేయడమైనది. మారం వెంకట సుబ్బయ్య కుటుంబసభ్యులుఈ రోజుఉభయ దారులుగా వ్యవహరి ంచారు. రేపు ఐదవరోజు అమ్మవారు లలతాత్రిపు సుందరీ దేవిగా దర్శనమి స్తారని ఆలయ ఈఓ మంజుల తెలియజేశారు.

# అంకాలమ్మ అమ్మవారు మీనాక్షి దేవి అలంకారంలో



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ నడిబొడ్డున వెలసినటువంటి అంకాలమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలుఅత్యంత వైభవంగా నిర్వహి స్తుండగా నాలుగవ రోజు సాయం కాల సమయాన మీనాక్షి దేవి అలం కారంలో అమ్మవారు భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగ ంగా ఉదయాస్తవాన అమ్మవారికి పం చామృత అభిషేకం సహస్రనా మార్చ న ధూపదీప నైవేద్యాల తో అనంతరం వైభవంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు దేవి నామస్మరణలతో ఆలయ లో తమ మక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా సాయంకాల సమయాన మీనాక్షి దేవి అలంకారంలో శోభాయమానంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలోని పాలకమండలి సభ్యులు అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సూర్య KADAPA కడప జిల్లా | ANNAMAIAH అన్నమయ్య జిల్లా గురువారం 19 అక్టోబర్ 2023



# శక్తి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు


శక్తి గణపతి ఉత్సవ కమిటీ అమ్మవారి దగ్గర సభ్యులు

యువకులు నిర్వహిస్తున్న దసరా సంబరాలు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలోని నీళ్ల ట్యాంకి వీధిలో ఏర్పాటు అయిన శక్తి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో యువకులు ఎంతో ఉత్సాహంగా భక్తి శ్రద్ధలతో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శక్తి గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మల్లికార్జున, గురుశంకర్ మాట్లాడుతూ తమ కాలనీలో ఉత్సాహవంతులైన యువకులతో కలిసి శక్తిగణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఏడాది వినాయక చవితి పండుగ 9 రోజులపాటు నిర్వహిస్తూ ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో వైభవంగా వినాయక చవితి పండుగ నిర్వహిస్తు న్నామని తెలిపారు. అదే విధంగా జమ్మలమడుగు పట్టణంలో ఎవరూ చేయనటు వంటి విధంగా తమ కమిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నుంచి శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా వినాయక చవితి పండు గలాగా నిర్వహిం చాలని తమ కమిటీ సభ్యులందరూ కలిసి తీర్మానిం చుకున్నామని తెలిపారు. చౌడేశ్వరి దేవి అమ్మవారి విగ్రహాన్ని దసరా ఉత్సవాలు ప్రారంభంలో ఏర్పాటు చేశామని ప్రతిరోజు అమ్మవారికి వివిధ అలంకా రాలు ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం పూట పూజా కార్యక్రమాలు, భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు సాయ ంత్రం 7 గంటలకు అమ్మవారికి పురోహితులతో రోజుకొక అలంకారం చేయించి అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించి భక్తాదులకు తీర్థప్రసాదా రాలు, అల్పాహారాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అమ్మవారికి మొదటి రోజు పార్వతీదేవి అలంకారం, 2వ రోజు బాలా త్రిపురసుందరేశ్వరి దేవి అలంకారం,3వరోజు గాయత్రీ దేవి అలంకారం,4వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం,5వ రోజు గజలక్ష్మి దేవి అలంకారం, 6వ రోజు సరస్వతి దేవి అలంకారం,7వ రోజు ధనలక్ష్మి అలంకారం, 8వ రోజు మహిషాసురమర్ధిని అలంకారం, 9వ రోజు అన్నపూర్ణాదేవి అలంకారం నిర్వహించి చివరగా 10వ రోజు శ్రీ చౌడేశ్వరి దేవి అలంకారం నిర్వహి ంచి అంగరంగ వైభవంగా అమ్మవారికి దసరా ఉత్సవాలు నిర్వహించుచు న్నామని తెలిపారు. పండుగ అనంతరం మూలవిరాట్ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణం సమీపంలో ఉన్న పెన్నా నదిలో నిమజ్జనం చేస్తామని తెలిపారు. కావున యువకుల ఆధ్వర్యంలో నిర్వహించుచున్న దసరా శరన్నవరాత్రి దేవి ఉత్సవాలకు పట్టణంలోని ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు, భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి కృప, ఆశీస్సులు పొందాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ఉల్లి మల్లికార్జున, నాగార్జున, గురుశంకర్ రెడ్డి, నాగయ్య, గురివి రెడ్డి, వెంకట రెడ్డి, వినోద్, శేఖర్, ఫణికుమార్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు మాధవరం-2 జగనన్న ఆరోగ్య సురక్ష



**సిద్దవటం మేజర్న్యూస్ :** సిద్దవటం మండలంలోని మాధవరం-2 సచివాల య ఆవరణంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ జవహర్ బాబు తెలిపారు. ఈ సంద ర్భంగా బుధవారం ఆయన మాట్లా డుతూ జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉదయం 8.30కి ప్రారంభమై సాయ ంత్రం వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో ఉచితముగా కంటి పరీక్షలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు మందులు స్పెషలిస్టలైన డాక్టర్ల అధ్వర్య ములో వైద్య చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే టోకన్లు తీసుకున్నపేషంట్లు అందరు తప్పక క్యాంపుకు వచ్చి వైద్య సేవలు ఉచితంగా పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు సచివాల య సిబ్బంది, వైద్య సిబ్బంది వాలంటీర్లు హాజరవ్వాలన్నారు. అలాగే స్థానిక సర్పంచులు, ఎంపిటీసీలు,ప్రజాప్రతినిధులుపాల్గొనాలని ఎంపిడిఓ తెలిపారు.

# పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా 21న జరుగు శాంతి ర్యాలీని విజయవంతం చేయండి

సంఘ సేవకులు, ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్



**కడప మేజర్ న్యూస్ :** ఈ సందర్భంగా ఆయన కార్యాల యంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21న పాలిస్తిన్ ప్రజలకు మద్దతుగా శాంతి ర్యాలీ నిర్వహి స్తున్నట్లు అయినా తెలిపారు ఈ ర్యాలీ రవీంద్ర నగర్ లోని యుఎస్ మహల్ నుంచి ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై పాత బస్టాండ్, నాగరాజు పేట లోని మహిళా డిగ్రీ కళాశాల ,బ్లూ డైమండ్ హెూటల్, పాత రిమ్స్ మీదుగా ఏడు రోడ్ల కూడలి చేరుకుంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లింలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అందరూ హాజరై పాలసీన ప్రజలకు మద్దతు తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు ఆశ్రయం కోసం వచ్చి పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ అమానుషంగా ఆ దేశాన్ని నాశనం చేసేందుకు చేస్తుందని మండిపడ్డారు గాజాలోని ఆసుపత్రి పై దాడి చేసి వందల మంది అమాయక ప్రజలను అమానుషంగా హత మార్చారని మండిపడ్డారు ప్రపంచ దేశాలు చొరవ తీసుకొని పాలిస్తీనా ప్రజలకు అండగా ఉండి శాంతి చేకూరేలా ప్రయత్నించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మన రాష్ట్ర ఐక్యవేదిక సభ్యులు కార్యకర్తలు ఇందులో ఉన్న ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరుతున్నాను.

# జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులవుతున్న యువత

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల యువత ఆకర్షితులవుతున్నారని ఆ పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొ న్నారు. ఆయన ఆధ్వర్యంలో శ్రీమతి దారం అనిత అధ్యక్షతన బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన నాయకురాలు మల్లికా మరియు సుప్రీం హర్ష,సోను రమేష్ ఆధ్వర్యంలో అమ్మ చెరువ మిట్ట ప్రాంతం నుంచి సుమారు 50 మంది యువత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లా డుతూ 2024లో పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయాలనే ఉద్దేశంతో యువత భవిష్యత్తుకు అండదండ జనసేన అధినేతేనని బలంగా నమ్మడం శుభ పరిణామమన్నారు. భవిష్యత్తు తరాలు బాగుం డాలంటే పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు ఉండాలని, ముఖ్య మంత్రి కావాలని ఆయన ఆకాం క్షించారు.వీరందరికీ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీని మదనపల్లి నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కిరణ్,అన్వేష్,భరత్,జై వర్ధన్,సాయి, నితిన్, నితీష్, సోమేష్, హేమంత్, దేవేంద్ర, మహేష్, గురు, శ్రీనాథ్,ప్రకాష్ ,భాను,చోటు, సన్నీ,నారీ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

మాఊరిసినిమా విజయోత్సవ సందర్భంగా

# దొండ్లవాగు మంజునాథరెడ్డి (బుల్ రెడ్డి) దివ్యాంగులకు లగేజి బ్యాగుల వితరణ



**పులివెందుల మేజర్న్యూస్ :** దొండ్లవాగు కుగ్రామంలో జన్మించి , స్వయంకృషితో అంచలం చలుగా ఎదిగి, తాను సినీనిర్మాతగా మారడంతో పాటు, రాయలసీమ యాస, భాషతో కూడిన మన సంస్కృతి ,సాంప్రదాయాలను ప్రతిబింపజేసే ఉత్తమ చిత్రాన్ని నిర్మించడంతోపాటు, ఈ చిత్రం ద్వారా ఎంతోమంది నూతన నటీనటులను, అందులోనూ ముఖ్యంగా ప్రతిభఉన్న పులివెందుల కళామతల్లి బిడ్డలను సినీ పరిశ్రమకు పరిచయం చేసిన మహెూన్నత వ్యక్తిగా, సేవాతత్పరతలో నిజజీవిత హీరోగా మంజునాథరెడ్డి అలియాస్ బుల్ రెడ్డిని అభివర్ణించవచ్చని,సినిమావిజయోత్సవ సందర్భంగా దివ్యాంగులకు చేయూతనివ్వడం అభినందించదగ్గ విషయమని వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొ న్నారు.పట్టణంలోని సుజాత థియేటర్లో విడుదలై, హౌస్ ఫుల్ కలెక్షన్లతో బ్లాక్ బస్టర్హిట్టాక్ సాధించిన, మాఊరి సినిమా విజయోత్సవ కార్యక్ర మంలో భాగంగా ఈరోజు ఉదయంమ్యాట్నీషోలో చిత్ర నిర్మాత మంజునాథరెడ్డి , హీరోమహేష్ ఇతర చిత్రనటీనటులతో కలిసి థియేటర్లో ప్రేక్షకుల సమక్షంలో 20 మంది దివ్యాంగులకు లగేజ్ బ్యాగులను వితరణంగా అందించారు.అదేవిధంగా నిరుపేద నేపాలి బాలికకు చదువుకునేందుకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంజు నాథరెడ్డి సేవాస్ఫూర్తిని పలువురు కొనియాడారు. తదనంతరం వికలాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యం లో నిర్మాతమంజునాథరెడ్డి,హీరోమహేష్ లను దుశ్శాలు వాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సినిమా హీరో మహేష్, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, నటీనటులు రైతు బిడ్డ హరి, రాఘవేంద్ర రెడ్డి, శివారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు సీజ్: కడప డిఎస్పీ



**సిద్దవటం మేజర్ న్యూస్ :** సిద్దవటం మండలంలోని మూలపల్లి వద్ద నుంచి మంగళవారం రాత్రి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 4 ట్రిప్పర్లు, 2 జేసీబీలు సీజ్ చేసినట్లు కడప డిఎస్పీ షరీఫ్ తెలిపారు. సిద్దవటం పోలీస్ స్టేషన్లో బుధవారం డిఎస్పీ మాట్లాడుతూ మండలంలోని మూలపల్లి వద్ద ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని జేపీ కంపెనీ వారు ఎస్.ఈ.బి అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు ఎస్.ఈ.బి అధికారులు సిద్దవటం ఎస్సై కు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక పోలీసులు, ఎస్.ఈ.బి అధికారులు వెళ్లి 4 ట్రిప్పర్లు, 2 జేసీబీలు సీజ్ చేసి నలుగురు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారని మరో ఇద్దరు డ్రైవర్లు పరారయ్యారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.బి సీఐ ఊరుక్కుందమ్మ, ఎస్.ఈ.బి ఎస్సై పురుషోత్తం బాబు, ఒంటిమిట్ట ఎస్సై మధుసూదన్ రావు, పోలీసులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పిల్లలకు అల్పాహారం పంపిణీ

– ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి.బుధవారం స్థానిక మదనపల్లె మండలం బసినికొండ వద్ద గల కూరపర్తి సాయిచైతన్య స్రవంతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నందు విద్యార్థులకు అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ మెండుగా ఉండాలని కాంక్షిస్తూ ఉదయం వారికి అల్పాహారాన్ని అందజేశారు.అలాగే ట్రస్ట్ అధ్యక్షులు పద్మనాభ రెడ్డి నిస్వార్థ సేవలను అభినందిస్తూ తన సహకారాన్ని అందిస్తానని వెల్లడించారు.ఈ సందర్భంగాపిల్లలుడాక్టర్ అప్పినపల్లి భాస్కరా చారివారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని,మరింత మందికి అయన సేవలు అందించే ఆర్థిక పరిపుష్టిని అమ్మవారు కల్పించి ఆశీర్వదిం చాలని కోరుతూ ప్రార్థన చేశారు. అదే విధంగా మదనపల్లె పట్టణం,బెంగుళూరు రోడ్డు,కోర్టు ప్రాంగణంలో గల కోర్టులోగంగమ్మఆలయానికిపంచలోహ వినాయకుడి విగ్రహన్ని డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కుటుంబ సమేతంగావెళ్లిబహుమానంగాఅందజేశారు. అమ్మ వారు, వినాయ కుడి ఆశీస్సులు తమ కుటుం బానికి ఉండాలని వేడుకొన్నారు.అలాగే ఆలయ ప్రధాన అర్చకులుఆశీర్వదించి తీర్థ,ప్రసాదాలు అందజేశారు.

## కౌమరీదేవి గా దర్శనమిచ్చిన చాముండేశ్వరి దేవి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని వైఎంఆర్ కాలనీలో వున్న సత్యనారాయణ స్వామి ఆలయ సముదాయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా బుధవారం నాలుగవ రోజు అమ్మవారికి కౌమరీదేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## చెన్నకేశవస్వామి ఆలయంలో సంతాన లక్ష్మీ అలంకారం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాలలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని పాత మార్కెట్ లో వున్న శ్రీ చెన్నకేశవస్వామి వారి ఆలయంలో నాలుగవ రోజు బుధవారం సంతాన లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## లంకమల అభయారణ్యంలో అటవీశాఖ అధికారుల కూంబింగ్



సిద్దవటం మేజర్ న్యూస్ : సిద్దవటం రేంజ్ పరిధిలోని లంకమల అభయారణ్యంలో స్క్వాడ్ రేంజర్ నయీం అలీతో కలిసి బుధవారం కూంబింగ్ నిర్వహించినట్లు సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో సిద్దవటం, మద్దూరు, గొల్లపల్లి, కొండూరు, రోళ్ళబోడు ప్రదేశాల్లో కూంబింగ్ చేశామన్నారు. అటవీ ప్రాంతంలో ఎలాంటి కదలికలు లేవని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, కడప స్క్వాడ్ సెక్షన్ అధికారి నాగరాజు, బీట్ అధికారి, రాజశేఖర్ రెడ్డి, సహాయ బీట్ అధికారిణి హైమవతి పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరమ్మని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** స్కిల్ డెవలప్మెంట్ కేసుల్లో అక్రమంగా అరెస్టుఅయిన తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుదుని అక్రమంగా అరెస్టు చేసి రాజ మండ్రిసెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడు ఉన్నారు. రాజమండ్రిలోఉన్న నారా భువనేశ్వరమ్మని మర్యాద పూర్వ కంగాకలిసి బాబుత్వరగా బెయిల్ పై రావాలని కోరడమైనది బువనేస్వరమ్మ కడప నుండి వచ్చారా అని ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు టిడిపి నాయకులు ఆకుల కృష్ణయ్య, బండి అమర్నాథ్, రాకెట్ రఫీ, మేకలబాబు,కొండపల్లి ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బాల త్రిపుర సుందరి దేవిగా చౌడేశ్వరి దేవి



**కె.వి పల్లి మేజర్‌న్యూస్ :** కెవిపల్లి మండలం ఎంవి పల్లి గ్రామపంచాయతీ జాండ్రపేటలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు అమ్మవారిని బాల త్రిపురసుందరిగాఅలంకరించి పూజలుజరిపారు ఉభయ దారులుగా చట్నా శివ, హరి, రెడ్డన్న కుటుంబ సభ్యులు వ్యవహరించి పూజ కార్యక్రమాలు చేపట్టారు అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యంకల్పించి తీర్థప్రసా దాలు ఆశీర్వాదాలుఅందజేశారు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ స్వామి.

## సిపిఎం రైల్వే స్టేషన్ వద్ద వ్యక్తి అనుమానాస్పద మృతి



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్:** మదనపల్లె సమీపంలోని సీటీఎం రైల్వే స్టేషన్ వద్ద ఓ యువకుడు బుధవారం మృతిచెందాడు. కదిరి రైల్వే ఎస్సై రహీం కథనం మేరకు.. గంగవరం మండలం జే.కొత్తూరుకు చెందిన మురగేష్ కుమారుడు రాజేష్ మదనపల్లె మండలంలోని సీటీఎం రైల్వే స్టేషన్ వద్దకు వచ్చాడు. అక్కడ రైలు పట్టాలపై అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. కదిరి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై రహీం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా టీడీపీ అధ్యక్షుడిని కలిసిన మొటుకు శివ



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు ను పలువురు టీడీపీ శ్రేణులు కలిశారు. బుధవారం మదనపల్లి పార్టీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మొటుకు శివ తోపాటు పలువురు టీడీపీ శ్రేణులు నూతనంగా నియమితులైన జిల్లా పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలో టీడీపీ పార్టీస్థితిగతులను ఆయనకువివరించారు.రాబోయేఎన్నికల్లో తంబళ్లపల్లి నియోజక వర్గంలో టీడీపీని మరింత బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గురించి పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వానికి రాజకీయ మనుగడే తప్పా రైతుల గురించి పట్టదని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సంవత్సరం వర్షాభావం వలన రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ మనుగడ కోసం ఆలోచిస్తుంది తప్ప రైతుల గురుంచి పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. రైతుల కష్టాల గురుంచి ఆలోచించే స్థితిలో ప్రభుత్వం లేదని, గండి కోట, మైలవరం జలాశయాల నుంచి కొంత నీరు వదలమని కలెక్టర్ ను లేఖ ద్వారా కోరామన్నారు. గత పాలకులు ఏమి చేసినా జగన్మోహన్ రెడ్డి అందుకు విరుద్ధంగా చేస్తున్నాడని విమర్శించారు. వేల కోట్ల రూపాయల టిడ్కో గృహాలు నిరుప యోగంగా పెట్టారన్నారు. సిఎం దోపిడిదారులతో కలిసి రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారు తప్ప రైతుల గురుంచి ఆలోచించడం లేదని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రైతుల పరిస్థితి బాగుండేదని గుర్తు చేశారు. ఎన్టీ ఆర్, వైఎస్ఆర్ హయాంలో రాయలసీమ కాలువల నిర్మాణం, ఆధునీకరణ చాలా బాగా జరిగిందని వివరించారు. సీఎం జగన్ ప్రతి సారి ప్రజలను సమస్యల నుంచి దృష్టి మరల్చాలనే ఉద్దేశ్యంతోనే రాజధానిని విశాఖ పట్నం కు మారుస్తానని చెబుతున్నారని, రాజధాని అనేది రాష్ట్ర నడిబొడ్డున, అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో వుండా లని తెలిపారు. ప్రజలు గత నాలుగున్నర సంవత్స రముల వైసీపీ పాలనలో పడుతున్న కష్టాలను గురించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించారని చంద్రబాబు ను జైలు లో పెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో శివాలయం మాజీ పాలకమండలి ఛైర్మన్ పల్లా శంకర నారాయణ, మాజీటిడిపిపట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు,తెదేపానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఆటో డ్రైవర్ల పోలీస్ ఈ చలనాలు రద్దు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ




**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాపితంగా ఆటో కార్మికులకు పెండింగ్లో ఉన్న పోలీసు ఈ-చలానాలు రద్దు చేసి, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రాధాకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరుతూ చేపడతామన్న ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత ఉద్యమాలపై ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని భారీగా పెనాల్టీలు పెంచే జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని ఆటో మోటార్ వాహనాల పై ఉన్న పెండింగ్ లో ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పేరుతో సంవత్సరానికి 10 వేల రూపాయలు ఇస్తూ మరో వైపు ఇన్సూరెన్స్, ఎఫ్. సి. పోలీసు ఈ చలానాలు పేరుతో ట్యాక్స్ పేరుతో ఆటో డ్రైవర్ల నుంచి విపరీతంగా ధరలు పెంచి దోపిడీ చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.ఆటో నడుపుతున్న ప్రతి ఆటో డ్రైవర్ కు వాహనమిత్ర పథకం వర్తించే విధంగా చూడాలని, ఆటోలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో ఆటో వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్ సిపిఐ ఏరియా సెక్రెటరీ శివరామకృష్ణదేవరా ఆటో వర్కర్స్ యూనియన్. నాగేశ్వర బ్రహ్మయ్య చంద్ర ఆనంద్ మౌలా రమణ హర్షద్ సుబ్బు అస్లాం రాజా నాగేంద్ర బాలు సుబ్రహ్మణ్యం చలపతి భాస్కర హరి ప్రసాద్ నరేష్ శిరీష్ హరి పాల్గొన్నారు

## రోడ్డు యాక్సిడెంట్లో గాయపడిన వ్యక్తి మృతి



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్:** మదనపల్లి పట్టణం ఈశ్వరమ్మ కాలనీలో మంగళవారం రాత్రి బైకు అదుపుతప్పి గాయపడ్డ కృష్ణారెడ్డి బుధవారంమృతి చెందాడు. రూరల్ ఎస్సై వెంకటేష్ కథనం మేరకు.. స్థానికకొత్తపల్లిపంచాయతీ ఎలకపల్లికుంటవడ్డీపల్లికిచెందిన శేఖర్ (47),ఈశ్వరమ్మ కాలనీకి చెందిన కృష్ణారెడ్డి(50) రాత్రి బైకులో వెళుతుండగా పెట్రోల్ బంకు వద్ద ఆటోకు సైడ్ ఇవ్వబోయే అదుపు తప్పి పడి ఇద్దరూగాయపడ్డారు. కృష్ణారెడ్డిని రుయాకు తరలించగా మృతి చెందాడు.



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జగనన్న ప్రభుత్వం చేసిన నిజమైన అభివృద్ధిని ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు చేపడుతున్న మన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమ అవగాహన,శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మన ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలు అమలు అయినాయని, అందరికీ అందుతున్నాయని అన్నారు . ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి , వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ,నియోజకవర్గ అబ్జర్వర్ పులి సునీల్ కుమార్,మండల కన్వీనర్ సుధాకర్ రాజు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, డైరెక్టర్లుమండల నాగేంద్ర, ముజీబ్,గునిశెట్టి ప్రశాంతి,జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, సర్పంచ్ బుడిగి శివయ్య , ఉప సర్పంచ్ తోట శివ సాయి, కో ఆప్షన్ సభ్యులు అన్వర్ భాష,పట్టణ కన్వీనర్ రమేష్,అంబటి మురళి, సర్పంచులు, ఎంపీటీసీలు,వాలంటీర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి భరోసా

### - ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా



**మదనపల్లె,మేజర్న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని మదనపల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా పేర్కొన్నారు.బుధవారం కురువంక వీహెచ్ సీ పరిధిలోని గ్రామ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవాజ్ బాషా హాజరయ్యారు.ముందుగా కురువంక ఎంపీటీసీ బెలే హారతి,బెలే రెడ్డి ప్రసాదులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్య మంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టున్నారన్నారు.వ్యాధుల నుండి ప్రజ లను కాపాడే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి శ్రీకా రం చుట్టార న్నారు.ఇప్పటికే ఆరోగ్య శ్రీ ద్వారా 3వేలకు పైగా జబ్బులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం అందజేయడం జరుగుతుంద న్నారు.ప్రజల శ్రేయస్సు కోసం ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టార న్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజల ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాల న్నారు. అనంతరం ఎంపీటీసీ బెలే హారతి మాట్లా డుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అని అన్నారు. ఇక ఎమ్మెల్యే నవాజ్ బాషా మదనపల్లి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇ.రెడ్డెమ్మ వెలుగు చంద్ర,మార్కెట్ యార్డ్ డైరెక్టర్టి.శ్రీనివాసులు రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ అజామ్, ఎంపీటీసీ హారతి,మండల కన్వీనర్ కరుణాకర్ రెడ్డి,జేసీఎస్ కన్వీనర్లు నాగరాజు, అనంత మునిశేఖర్,వైస్ ఎంపీపీ శ్రీమతి నందిని తాజ్,ఎంపీడీవో భాను ప్రసాద్,తహశీల్దార్ మహ బూబ్ చాంద్,సిడిపీఓ సుజాత,మండల స్థాయి అధికారులు,పీఎస్ హరి,బాబా మస్తాన్ డాక్టర్లు పర్వీన్ ఖాన్,ఝాన్సి, రామాంజనేయులునాయక్,వేంకటేశ్వర రెడ్డి,సచి వాలయంసిబ్బందివాలంటీర్లు,ఆశా వర్కర్లు పాల్గొ న్నారు.ఇందులో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో న్యుట్రిషన్ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది

# ఎస్పీ గారూ...నా బిడ్డ ఆచూకీ తెలపండి ...!

### - కిడ్నాపర్ పై ప్రత్యేక దృష్టి పెట్టండి - అతన్ని పట్టుకొని అరెస్టు చేసి నా బిడ్డను నాకు ఇవ్వండి

### - అలాగే జగనన్నకు చెబుతాం కు ఫిర్యాదులు- న్యాయం చేయాలని కుమార్తె వేదాంతి బాధితురాల తల్లి ఆవేదన... విజ్ఞప్తి

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్పీ గారు... సార్ మీరు ప్రత్యేక దృష్టి పెట్టి కిడ్నాపర్ పట్టుకొని నా బిడ్డను నాకు ఇప్పించండి అని బాధితురాలు వేదాంతి తల్లి ఆవేదన విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం కిడ్నాప్ కు గురైన కుమార్తె వేదాంతి తల్లి విశాలాక్షి , జ్యోతి నాలుగవ చెల్లెలు విశాలాక్షి అక్క జ్యోతి మీడియాకు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మొదటగా అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం కొత్తపల్లి పంచాయతీ ఈశ్వరమ్మ కాలనీలో కాపాడుకుంటున్న లేట్ చిన్న నరసింహులు భార్య జ్యోతి మాట్లాడారు. తన నాలుగవ చెల్లెలు విశాలాక్షి భర్త శంకర్ కు ఆరోగ్యం సరిగా లేక గత ఎనిమిది నెలల క్రితం మరణించినాడు. భర్త మృతి చెందిన తర్వాత నా చెల్లెలు విశాలాక్షి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు కువైట్ కు వెళ్ళింది. తన కుమార్తె టీ వేదాంతి (14) వయసు కలిగిన అమ్మాయిని మేము కాపురం ఉంటున్న ఈశ్వరమ్మ కాలనీలో వదిలిపెట్టి వెళ్ళిపోయింది. అలాగే అన్నా మొదటి చెల్లెలు భారతి అనారోగ్యంతో గత సంవత్సరం క్రితం మృతి చెందింది. ఆమె పిల్లలు కూడా నా దగ్గరే ఉంటున్నారు. నా మొదటి చెల్లెలు భారతి భర్త ఎస్ పజిల్ గుజరాత్ రాష్ట్రానికి చెందినవాడు. అప్పుడప్పుడు మా ఇంటిలో ఉన్న తన పిల్లలను చూసుకొని పోయేందుకు వచ్చి వెళు తుండేవాడు. మరో పర్యాయంలో ఒకరోజు తన



బిడ్డలను చూడడానికి నా చెల్లెలు భారతి భర్త పజిల్ మా ఇంటికి వచ్చి ఉన్నాడు. మార్చి 15 2023 రోజున నేను ఆవులకు గడ్డి కోసుకొని వచ్చేందుకు ఇంటి నుండి ఉదయం 7 గంటలకు పొలానికి బయలుదేరి వెళ్లాను. ఆవులకు గడ్డి కోసుకొని తిరిగి ఇంటికి 8:30 గంటలకు వచ్చాను. ఇంతలో నా నాలుగవ చెల్లెలు విశాలాక్షి కుమార్తె వేదాంతి (14) కనపడలేదు. మా ఇంటిలో చుట్టుపక్కల మా గ్రామంలో మా బంధువుల ఇళ్లకు ఫోన్లు చేసి వేదాంతి అమ్మాయిని గురించి అడిగాము. ఆ పాప ఎక్కడ లేదని తేలింది. ఇంతలో తన బిడ్డలను చూడడానికి వచ్చిన నా చెల్లెలు భారతి భర్త పజిల్ కూడా కనపడలేదు. తన బిడ్డలను చూడడానికి వచ్చిన పజిల్ నాలుగవ చెల్లెలు విశాలాక్షి కుమార్తె వేదాంతి ని కిడ్నాప్ చేసి తీసుకువెళ్లాడు. అతని మీద మాకు అనుమానంగా ఉంది. జరిగిన సంఘటనలపై మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గారికి వారిదివ్య సమూహామునకు ఫిర్యాదు చేసాము. నా చెల్లెల విశాలాక్షి కుమార్తె వేదాంతి కనపడలేదని నా మొదటి చెల్లెలు భారతి భర్త పజిల్ పై అనుమానం ఉందని అతని వేదాంతి పాపను కిడ్నాప్ చేశారని, ఎందుకంటే అతను ఇంటికి వచ్చి తిరిగి ఇంటి నుండి వెళ్లిన రోజు నుండి వేదాంతి కనపడలేదని పజిల్ పై అనుమానం ఉందని పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాము. విషయం తెలుసుకున్న నా చెల్లెలు విశాలాక్షి కువైట్ నుండి మా ఇంటికి వచ్చింది. తన కుమార్తె వేదాంతి ఆచూకీ లేకపోవడంతో బోరున ఏడ్చుతున్నది. అంతేకాకుండా తన బిడ్డను తనకు అప్పగించాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తుంది. జరిగిన సంఘటనపై జగనన్నకు చెబుతాం కు కూడా ఫిర్యాదు చేసింది. కావున మా మీద దయ ఉంచి కిడ్నాప్ గురైన వేదాంతిని కిడ్నాప్ చేసి ఇంటి నుండి తీసుకువెళ్లిన పజిల్ పట్టుకొని విచారణ జరిపి తన బిడ్డను తమకు అప్పగించాలని జ్యోతి తన నాలుగవ చెల్లెలు విశాలాక్షి అన్నమయ్య జిల్లా ఎస్పీకి పోలీసు ఉన్నత అధికారులకు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా ఎస్పీ గారు పోలీసు ఉన్నతాధికారులు అధికారులు పోలీసులు వెంటనే స్పందించి కిడ్నాప్ గురైన వేదాంతి ఆచూకీ తెలిపి కిడ్నాప్ చేసిన పజిల్ ను పట్టుకొని వేదాంతి ని జ్యోతి విశాలాక్షి అక్క చెల్లెలకు అప్పగిస్తారని విశాలాక్షి కుటుంబానికి పోలీసులుతగు న్యాయం చేస్తారని ఆశిద్దాం.

## దసరా కానుకగా ఉద్యోగులకు డీఏ ఇంకెప్పుడు

### ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** దసరాకు ఉద్యోగులకు డీఏ ఇస్తామని ప్రభుత్వం మరొకసారి మోసం చేసిందని , ప్రతిసారీ డీఏ ఇస్తామని ఊరించడమే కాని ఉద్యోగులకు ఇచ్చింది మాత్రం ఏమీ లేదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు దసరా కానుకగా 4 శాతం డీఏ పెంచుతున్నట్లు ప్రకటించారని మన రాష్ట్రం ప్రభుత్వం మాత్రం ఇస్తామన్న డీఏను ఇవ్వకుండా ఉద్యోగులను నిరాశపరిచిందన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు ఎంతో బకాయిపడ్డ ప్రభుత్వం ఇప్పుడు సకాలంలో ఇవ్వాల్సిన డీఏలుకూడాఇవ్వకుండా వేధించడం భావ్యం కాదన్నారు. ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలను ,సి పి ఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ ,ఇవ్వాల్సిన బకాయిలను, మెరుగైన పీఆర్సీని ఇచ్చి వారి మనసులను గెలుచుకోవాలే కాని ఆర్థికంగా ఇబ్బంది పెట్టడం తగదన్నారు.

## సజ్జల దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన భాషా పండిట్లు



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** పరిష్కారం లేక అలాగే మిగిలిపోయిన భాషా పండిట్ల సమస్యను బుధవారం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి రాష్ట్ర ఉపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అంకాల్ కొండయ్య 2019 నవంబర్లో రాష్ట్రంలోని 1024 పండిట్లు 2650 పిఈ టీ లకు పదోన్నతులు కల్పించి ముఖ్యమంత్రి జగాన్ ద్వారా తమరే న్యాయం చేశారని, కానీ అదే సమయంలో అర్హతల లో చేసిన మార్పు వల్ల పదోన్నతులు రాక 1137 మంది పండితులు అలాగే డిఈఓ పూల్ లో మిగిలి పోయారు కావున వారికి పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని సజ్జల రామకృష్ణా రెడ్డికి తెలుపగా ఆయన సానుకూలంగా స్పందించి తప్పక పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారని అంకాల్ కొండయ్య తెలిపారు.

# నారసింహం... నమో నమ:



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్:** శ్రీకృష్ణాలయంలో దేవీ శరన్న వరాత్రులు నిర్వహి స్తున్న విషయం పాఠకులకు విధి తమే. కాగా ఈ ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శ్రీ కృష్ణ భగవానుడు భక్తులను నరసింహ స్వామి గా అనుగ్ర హించాడు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఆన్ డ్యూటీలో కౌన్సిలర్ ఇర్ఫాన్



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** స్థానిక పట్టణంలోని 13వ వార్డులోని సమ స్యలు పరిష్కరిం చేందుకు కౌన్సిలర్ ఆన్ డ్యూటి కార్యక్రమం చేపట్టినట్లు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని మెయిన్ వాటర్ ట్యాంకు మరమ్మత్తులు జరుగు తున్నందున 13వ వార్డు ప్రజ లకు మంచి నీళ్ల సమస్య ఉం దని తన దృష్టికి వచ్చిన వెంటనే పనులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా త్వరితగతిన పనిని పూర్తి చేయాలని సిబ్బందికి కోరారు. ఈ పని పూర్తి అయ్యేంతవరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా తన సొంత ఖర్చుతో ప్రైవేటు మినరల్ వాటర్ ట్యాంకుల ద్వారా ప్రజలకు మినరల్ వాటర్ అందించారు. వాటర్ సమస్యను తక్షణమే స్పందించి మినరల్ వాటర్ అందించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ ఇర్ఫాన్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ఎల్ హెచ్ఎంఎస్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలి

**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పట్టణ ప్రజలకు దొంగతనాల నివారణ కోసం ఎలెచ్ఎంఎస్ సేవలను ఉ చితంగా ఏర్పాటుచేశామని ఏఎస్పీ ప్రేరణకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దసరా సెలవుల్లో ప్రజలు దొంగతనాల నుండి అప్రమత్తంగా ఉండాలని , ఎలెచ్ఎంఎస్ సేవలు ఉపయోగించుకోవాల న్నారు. ప్రజలు తమ ముబైల్లో ఎలెహెచ్ఎంఎస్ యావన్ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. దసరా సెలవుల్లో భాగంగా ఇతర ప్రదేశాలకు వెల్లేవారు ప్రొద్దుటూరు రూరల్ కమాండ్ కంట్రోల్ నెంబర్ 91211 00702కు, లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించి, ఈ సేవలను పొందవచ్చని అన్నారు. వీలైతే మీ యొక్క విలువైన వస్తువులు, ఆభరణాలు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలనిసూచించారు. అదేవిధంగా దసర పండుగ నవరాత్రులుసంధర్భంగాఇండ్లకుతాళంవేసిదర్శనానికి ఆల యాలవద్దకులేదాఎగ్జిబిషన్లేదాఇతరఅవసరాలకు ఇల్లు వదిలి బయటకువెళ్లేటప్పుడుదొంగతనాలనివారణకోసంప్రజలు అప్ర మత్తంగాఉండితగుజాగ్రత్తలుతీసుకోవాలని ఆమె సూచించారు.